News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :82 | ఖమ్మం | శుక్రవారం, మే 9, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## పాక్ దుస్సాహసం.. తిప్పికొట్టిన భారత్

- యుద్ధ విమానాలతో దాడికి పాక్ విఫలయత్నం
- జమ్మూ, రాజస్థాన్, పంజాబ్‌లపైకి ప్రయోగం
- విమానాశ్రయం, సైనిక కేంద్రాలే లక్ష్యం..
- ఆత్మాహుతి డ్రోన్లను ప్రయోగించిన శత్రు దేశం
- 3 ఫైటర్ జెట్లసహా అన్నింటినీ చిత్తుచేసిన భారత సైన్యం
- మనకు ఎటువంటి నష్టమూ జరగలేదు: రక్షణశాఖ
- ఉద్రిక్తతల నేపథ్యంలో సరిహద్దు రాష్ట్రాల్లో బ్లాక్అవుట్
- ఇళ్లలో నుంచి బయటకు రావొద్దని ప్రజలకు హెచ్చరిక
- ధర్మశాలలో ఐపీఎల్ మ్యాచ్ అర్ధంతరంగా రద్దు
- ప్రధాని మోదీకి పరిస్థితిని వివరించిన డోభాల్
- ఢిల్లీలో హై అలర్ట్.. దేశవ్యాప్తంగా అప్రమత్తత
- తొలుత 15 చోట్ల దాడులకు పాక్ పన్నాగం
- ముందుగానే గుర్తించి అడ్డుకున్న మన సైన్యం
- పాకిస్థాన్ రక్షణ వ్యవస్థల ధ్వంసం





ఉగ్రమూకలను పెంచి పోషిస్తున్న పాకిస్థాన్ దుస్సాహసానికి ఒడిగట్టింది. రెచ్చగొట్టే ధోరణిని మళ్లీ ప్రదర్శించింది. గురువారం రాత్రి క్షిపణులు, ఆత్మాహుతి డ్రోన్లు, యుద్ధ విమానాలను మన దేశంపైకి ప్రయోగించింది. సరిహద్దు రాష్ట్రాలైన జమ్మూ కశ్మీర్, రాజస్థాన్, పంజాబ్‌లపైకి వాటిని వదిలింది. జమ్మూ విమానాశ్రయంతోపాటు సరిహద్దుల్లోని పలు సైనిక కేంద్రాలను లక్ష్యంగా చేసుకుంది. 35 నిమిషాలపాటు

వివరాలు 2లో..



## బడాబాబుల ఆక్రమణలపై కఠిన చర్యలు



- పేదలపై దయ చూపాలి..
- కబ్జాలు, ప్రకృతి విపత్తుల నుంచి రక్షించేందుకే హైడ్రా
- మూసీపై స్థానికులతో నేరుగా మాట్లాడతా
- హైడ్రా ఠాణా ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

చెరువులు, నాలాలు, ప్రభుత్వ భూముల ఆక్రమణలపై చర్యలు తీసుకునే సమయంలో పేదల పట్ల దయతో వ్యవహరించాలని, బడాబాబుల ఆక్రమణలపై మాత్రం కఠిన చర్యలు చేపట్టాల్సిందేనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హైడ్రాకు స్పష్టం చేశారు. సికింద్రాబాద్ పరిధి రాణిగంజ్ వద్దనున్న బుద్ధభవన్‌లో ఏర్పాటుచేసిన హైడ్రా పోలీస్‌స్టేషన్‌ను, వెబ్‌సైట్, వాహనాలను సీఎం గురువారం ప్రారంభించి ప్రసంగించారు. మూసీ నది, జంట జలాశయాలతో పాటు హైదరాబాద్‌లోని చెరువులు, నాలాలు,

వివరాలు 2లో..

## మిర్చి క్వింటాకు రూ.10,374

### అంతకంటే తక్కువ ధర పలికితే ఎంఐఎస్ కింద రైతులకు కేంద్రం సాయం: కిషన్‌రెడ్డి



మార్కెట్ జోక్యం పథకం (ఎంఐఎస్) కింద కేంద్ర వ్యవసాయశాఖ తెలంగాణలో మిర్చి ధర క్వింటాకు రూ.10,374గా నిర్ణయించిందని, బహిరంగ మార్కెట్‌లో ఇంతకంటే తక్కువ ధరకు రైతులు విక్రయించాల్సి వస్తే ఆ తేడా మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వం

వివరాలు 2లో..

## గిరిజనులకు వరం.. ఇందిరా సౌరగిరి జలవికాసం

### 18న మన్ననూరులో ప్రారంభించనున్న సీఎం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించనున్న ఇందిరా సౌరగిరి జలవికాస పథకం గిరిజనులకు వరంగా మారనుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా

వివరాలు 2లో..

## నైపుణ్య శిక్షణ.. ఉద్యోగావకాశాలు

- జేఎన్‌టీయూహెచ్‌తో టీసీఎస్ అయాన్ ఒప్పందం
- తొలిదశలో 100 మంది విద్యార్థులకు 20 వారాల శిక్షణ
- శ్రీధర్‌బాబు సమక్షంలో ఒప్పందం



ఇంజినీరింగ్ విద్యార్థులకు నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు జేఎన్‌టీయూ–హైదరాబాద్.. టీసీఎస్ అయాన్ కంపెనీ అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. 'ప్లేస్‌మెంట్ సక్సెస్ ప్రోగ్రామ్' కింద తొలిదశలో మంథని జేఎన్‌టీయూలో పైలట్ ప్రాజెక్టుగా ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తారు. 100 మంది విద్యార్థులను ఎంపిక చేసుకొని.. టీసీఎస్ అయాన్ 20 వారాల శిక్షణ ఇస్తుంది. అనంతరం ఈ సంస్థకు అనుబంధంగా

వివరాలు 2లో..

## మా జవాన్లు తలుచుకుంటే పాక్ ఉండదు




- భారత్ వైపు కన్నెత్తిచూస్తే నూకలు చెల్లినట్టే
- 'ఆపరేషన్ సిందూర్' వెనుక 140 కోట్ల మంది భారతీయులున్నారు
- ఉగ్రవాదానికి వ్యతిరేకంగా చేపట్టిన సంఘీభావ ర్యాలీలో సీఎం రేవంత్‌రెడ్డి

వివరాలు 2లో..

## జగన్ పాలేరు కేశినేని నాని... ప్రజారాజ్యంలో చేరి చిరంజీవినే విమర్శించారు

- కేశినేని నానికి వెన్నుపోటు రాజకీయాలు అలవాటన్న కేశినేని చిన్ని
- టీడీపీ ద్వారా గెలిచి వైసీపీకి నాని అమ్ముడుపోయారని ఆరోపణ
- లిక్కర్ స్కామ్‌లో తాడేపల్లి ప్యాలెస్ లో ఉన్న వ్యక్తే సూత్రధారి అని ఆరోపణ

వివరాలు 2లో..



## దయచేసి భారత్ నుంచి పాకిస్థాన్‌ను కాపాడండి

### పాకిస్థాన్ ఎంపీ కన్నీంటి పర్యంతం

- భారత్ దాడులతో పాక్ విలవిల... పార్లమెంట్‌లో ఎంపీ ఆవేదన
- ఆపరేషన్ సిందూర్, పాక్‌లో డ్రోన్ల కలకలంపై ఎంపీ ఆందోళన
- భారత్ నుంచి మమ్మల్ని కాపాడలంటూ పాకిస్థాన్ ఎంపీ కన్నీరు!
- మనల్ని నిందితుల్లా చూస్తున్నారని ఆవేదన

వివరాలు 2లో..



## అందాల పోటీకి ముస్తాబైన భాగ్యనగరి

- 109 దేశాల పోటీదారుల రాక.. సంప్రదాయ స్వాగతం
- రేపటి నుంచి గచ్చిబౌలిలో మిస్ వరల్డ్ పోటీలు
- ప్రారంభించనున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- పేరిణి కళాకారిణులతో తొలి నృత్య ప్రదర్శన



తెలంగాణలో తొలిసారి జరగనున్న 72వ మిస్ వరల్డ్–2025 పోటీలు అటు దేశానికి, ఇటు మన రాష్ట్రానికి విశ్వవేదికపై విశిష్ట గుర్తింపును తీసుకురానున్నాయి. ఈ పోటీల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం 'తెలంగాణ జరూర్ ఆనా' (తెలంగాణకు తప్పకుండా రండి) అనే నినాదాన్ని ప్రపంచవ్యాప్తంగా పరిచయం చేస్తోంది. గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో 10వ తేదీ సాయంత్రం 5 గంటలకు అధికారికంగా

వివరాలు 2లో..

## శ్రీసిటీకి విమానాశ్రయంతో డైరెక్ట్ కనెక్టివిటీ ఇస్తాం




- ఎల్‌జీ యూనిట్ నిర్మాణానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్న మంత్రి
- రాబోయే 4ఏళ్లలో శ్రీసిటీకి తిరుపతి ఎయిర్‌పోర్టుతో డైరెక్ట్ కనెక్టివిటీ కల్పిస్తామని వెల్లడి
- ఒక ప్రతిష్టాత్మకమైన యూనిట్ ఏర్పాటుకు ఏపీను ఎంచుకున్న ఎల్‌జీకి లోకేశ్ ధన్యవాదాలు

వివరాలు 2లో..

## విద్యుత్ శాఖపై జగన్ ప్రభుత్వం రూ. 1.25 లక్షల కోట్ల అప్పు చేసింది

- రాష్ట్ర శ్రేయస్సు పట్ల జగన్‌కు శ్రద్ధ లేదని మంత్రి గొట్టిపాటి విమర్శ
- సొంత మీడియా ద్వారా జగన్ అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని మండిపాటు
- వైసీపీ ప్రభుత్వం అధిక ధరకు విద్యుత్ కొనుగోలు చేసిందని, తాము తక్కువకే కొంటున్నామని వెల్లడి

వివరాలు 2లో..



# మా జవాన్లు తలుచుకుంటే పాక్ ఉండదు

"మా దేశ సరిహద్దుల్లోకి చొచ్చుకు వచ్చిన ఉగ్రవాదులను ప్రోత్సహించిన పాకిస్థాన్ పాలకులారా... గుర్తుపెట్టుకోండి... మా వీర జవాన్లు తలుచుకుంటే ప్రపంచపటంలో పాకిస్థాన్ దేశం ఉండదు.. దొడ్డిదారిన దేశంలో ప్రవేశించి మా తల్లులు, ఆడబిడ్డల నుదుట సిందూరాన్ని తుడిచేశారు.. భారతీయులపై దాడులు చేస్తామంటూ ఉగ్రవాదులు విర్రవీగారు... వారికి మద్దతు ఇచ్చిన మీకు, ముష్కరులకు ఆపరేషన్ సిందూర్ ద్వారా బుద్ధిచెప్పాం.. ఈ మహత్ కార్యక్రమం వెనుక 140 కోట్ల భారతీయులున్నారు. ఉగ్రవాదుల పీచమణిచే వరకూ ఆపరేషన్ సిందూర్ కొనసాగుతుంది" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం గురువారం చేపట్టిన సంఘీభావ ర్యాలీలో త్రివర్ణ పతాకం చేతబూని ఆయన పాల్గొన్నారు. ముందుగా పోలీసులు, వేలమంది ప్రజలు, మాజీ సైనికులు, ఎన్‌సీసీ కేడెట్లు తదితరులు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సచివాలయానికి చేరుకున్నారు. సాయంత్రం 6.45గంటలకు సీఎం రేవంత్ త్రివర్ణపతాకం పట్టుకుని బయటకు రాగా ఆయనను అనుసరించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, ఐపీఎస్‌లు, ఐఏఎస్‌లు, ప్రభుత్వ అధికారులు... ఇలా అంతా సచివాలయం నుంచి నెక్లెస్‌రోడ్ రోటరీ వద్దకు చేరుకున్నారు. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. సచివాలయం నుంచి నెక్లెస్ రోటరీ వరకూ ర్యాలీ కొనసాగడంతో హుస్సేన్‌సాగర్ భావోద్వేగ సాగరంగా మారిపోయింది. ఇరవై నిమిషాలపాటు ర్యాలీలో నడిచిన సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు, అధికారులు పహల్గాంలో ఉగ్రవాదుల కాల్పుల్లో మృతిచెందిన వారి చిత్రపటాలకు నివాళులర్పించారు. నిమిషంపాటు మౌనం పాటించారు. అక్కడున్న వారందరి హృదయాలు భారమయ్యాయి.

పహల్గాంలో ఉగ్రవాదుల కాల్పుల్లో మృతిచెందిన వారి చిత్రపటాల వద్ద నివాళి అర్పిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, చిత్రంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు, జూపల్లి తదితరులు

**దేశ భద్రత విషయంలో ఎక్కడా రాజీపడబోం**

నివాళి అర్పించిన అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ మాట్లాడుతూ పాకిస్థాన్ దుష్ట పన్నాగాలకు దీటైనరీతిలో భారత సైన్యం బుద్ధి చెబుతోందని అన్నారు. భారత ప్రజలంతా శాంతికాముకులని.. అది చేతగానితనం అనుకుంటే.. ఎవరైనా సరే వారి అంతుచూస్తామని, ఉగ్రవాదాన్ని తుదముట్టించేందుకు నాలుగుకోట్ల మంది తెలంగాణ ప్రజలు మద్దతుగా నిలుస్తారని వివరించారు. దేశ భద్రత విషయంలో ఎక్కడా రాజీపడబోమని, ఇలాంటి సందర్భాల్లో రాజకీయాలు, పార్టీలు, జెండాలు, ఎజెండాలకు అతీతంగా దేశ ప్రజలంతా ఏకమవుతామని అన్నారు.

**మా సహనాన్ని పరీక్షిస్తే...**

"బ్రిటిష్ పాలకుల చేతుల్లో ఎన్నో చిత్రహింసలు ఎదుర్కొని శాంతియుత నిరసనల ద్వారా మహాత్మాగాంధీ దేశానికి స్వాతంత్ర్యం తెచ్చారు. అదేసమయంలో పాకిస్థాన్‌కు కూడా స్వేచ్ఛావాయువులు

పీల్చుకునే అవకాశం కల్పించాం. అప్పటి నుంచి ఇప్పటి వరకూ మనం పొరుగుదేశాలతో శాంతియుతంగా వ్యవహరిస్తుంటే.. పాకిస్థాన్ పాలకులు మనల్ని రెచ్చగొట్టేలా సరిహద్దుల్లో కవ్వింపు చర్యలకు పాల్పడుతూనే ఉన్నారు. మా సహనాన్ని పరీక్షిస్తే..ఎలా ఉంటుందో ఆపరేషన్ సిందూర్ ద్వారా మీకు సరైన సమాధానం చెప్పాం. మీరు మీ దుష్టపన్నాగాలు ఆపేంత వరకూ కొనసాగిస్తాం.. మా పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీలు ప్రధానమంత్రి నరేంద్రమోదీని కలిసి ఇప్పటికే సంపూర్ణ మద్దతు ప్రకటించారు" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు.

# పాక్ దుస్సాహసం.. తిప్పికొట్టిన భారత్

- మొదటి పేజీ తరువాయి

సాగిన ఈ ప్రయత్నాలను భారత్ సమర్థంగా తిప్పికొట్టింది. 8 డ్రోన్లను, 3 ఫైటర్ జెట్లను కూల్చేసింది. పాక్ పైలట్‌ను భారత సైన్యం బందీగా పట్టుకుంది. పాక్ దుస్సాహసంపై జాతీయ భద్రతా సలహాదారు అజీత్ డోభాల్ సమీక్షించారు. అనంతరం ఆయన పూర్తి వివరాలను ప్రధాని మోదీకి తెలియజేశారు. పాక్ దాడి తర్వాత– ఫైసలాబాద్, సర్గోదాల్లోని ఆ దేశ రక్షణ వ్యవస్థలను భారత్ ధ్వంసం చేసింది. వాస్తవానికి బుధవారం రాత్రి నుంచీ దాడులకు ప్రయత్నిస్తున్న పాకిస్థాన్ క్షిపణులు, డ్రోన్లతో దాడిచేయడానికి 15 లక్ష్యాలను ఎంచుకుంది. దీన్ని ముందుగానే పసిగట్టిన భారత్ ఇంటిగ్రేటెడ్ కౌంటర్ మానవ రహిత ఎయిర్‌క్రాఫ్ట్ వ్యవస్థ (గ్రిడ్ అండ్ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు)తో విజయవంతంగా అడ్డుకుంది. పాకిస్థాన్‌లోని పలు ప్రాంతాల్లోని గగనతల రక్షణకు సంబంధించిన రాడార్లను, వ్యవస్థలను భారత్ గురువారం ఉదయం ధ్వంసం చేసింది. పాక్ రాజధాని నగరం ఇస్లామాబాద్‌లో గురువారం సైరన్ల మోత మోగింది. అదే సమయంలో ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్ కార్యాలయంలో సమావేశం జరుగుతుండటం గమనార్హం. గురువారం రాత్రి పాక్ మళ్లీ క్షిపణులు, డ్రోన్లను ప్రయోగించింది.

జమ్మూ, ఉధంపూర్, అఖ్నూర్, పూంఛ్, రాజస్థాన్‌లోని జైసల్మేర్, పోఖ్రాన్, పంజాబ్‌లోని పఠాన్‌కోట్, జలంధర్ లక్ష్యంగా పాక్ ఈ డ్రోన్లను ప్రయోగించింది. సత్వారా, సాంబా, ఆర్‌ఎస్ పురాల్లో క్షిపణి దాడులకు పాక్ ప్రయత్నించింది.

జమ్మూ విమానాశ్రయం సహా పలు కీలక ప్రాంతాలవైపు డ్రోన్లు వచ్చాయి. దీంతో ప్రజలంతా వెంటనే ఇళ్లలోకి వెళ్లిపోయారు. దుకాణాలను మూసివేశారు. గగనతల రక్షణ వ్యవస్థ ఈ డ్రోన్లను విజయవంతంగా అడ్డుకుని కూల్చేసింది. జమ్మూ సిటీలో విద్యుత్తు సరఫరాను అధికారులు నిలిపేశారు. కమ్యూనికేషన్ వ్యవస్థలు మూగబోయాయి. జమ్మూలో పలు సైనిక కేంద్రాలున్నాయి. విమానాశ్రయంవద్ద భారీ శబ్దాలు వినిపించాయని స్థానికులు తెలిపారు.

జమ్మూ యూనివర్సిటీకి సమీపంలో 2 పాక్ డ్రోన్లను భారత్ ధ్వంసం చేసింది.

ఉరీలో పౌర నివాసాలే లక్ష్యంగా పాక్ దాడులకు తెగబడింది. జమ్మూ కశ్మీర్‌లో ఉగ్రదాడులు చేయాలని టెర్రరిస్టులకు పాక్ ఐఎస్ఐ సూచించింది. దీంతో అనంత్‌నాగ్‌లోని ఖుంద్రూలో ఉన్న ఆయుధ డిపోవద్ద పేలుళ్లకు వారు పాల్పడినట్లు సమాచారం.

ఉద్రిక్తతల దృష్ట్యా అఖ్నూర్, కిశ్త్‌వాద్, సాంబా సెక్టార్లలో అధికారులు పూర్తిగా విద్యుత్ సరఫరాను నిలిపేశారు. జమ్మూ జిల్లా వ్యాప్తంగా సైరన్లు మోగిస్తున్నారు. ప్రజలు ఇళ్లలోనే ఉండాలని సైన్యం హెచ్చరికలు జారీ చేసింది.

హిమాచల్ ప్రదేశ్‌లోని ధర్మశాలలో ఐపీఎల్ మ్యాచ్‌ను భద్రతా కారణాలరీత్యా అర్ధంతరంగా రద్దు చేశారు.

పలు రాష్ట్రాల్లో అధికారులకు సెలవులను ప్రభుత్వాలు రద్దు చేశాయి. విద్యా సంస్థలకు సెలవులిచ్చాయి.

దిల్లీలో ప్రజలు ప్రముఖ ప్రదేశాల్లో తిరగడాన్ని నిషేధించారు.

'జమ్మూ, పఠాన్‌కోట్, ఉధంపూర్‌లను పాక్ డ్రోన్లు, క్షిపణులు లక్ష్యంగా చేసుకున్నాయి. వెంటనే వాటిని నిర్వీర్యం చేశాం. ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదు' అని రక్షణశాఖ అధికార ప్రతినిధి గురువారం రాత్రి తెలిపారు.

# అందాల పోటీకి ముస్తాబైన భాగ్యనగరి

- మొదటి పేజీ తరువాయి

ప్రారంభమయ్యే వేడుకలు రాత్రి 8 గంటల వరకు కొనసాగుతాయి. వేడుకల్లో మన సంస్కృతి, సంప్రదాయాలను చాటిచెప్పేలా కోస్గి, వరంగల్ ప్రాంతాలకు చెందిన 250 మంది కళాకారిణులతో పేరిణి నృత్య తొలి ప్రదర్శన ఉంటుంది. దీంతోపాటు గుస్సాడీ, ఒగ్గుడోలు, కోలాటం వంటి జానపద కళారీతులనూ ప్రదర్శించనున్నారు. ఈ మేరకు గురువారం సాయంత్రం వరకు 109 దేశాల నుంచి మిస్‌వరల్డ్ పోటీదారులు హైదరాబాద్‌కు చేరుకున్నారు. వీరితోపాటు మిస్‌వరల్డ్ నిర్వాహక బృందం, సిబ్బంది కూడా వచ్చారు.

**జయజయహే తెలంగాణతో షురూ**

ప్రారంభ వేడుకల్లో మొదట రాష్ట్ర గీతం 'జయజయహే తెలంగాణ'ను ఆలపిస్తారు. అనంతరం మిస్‌వరల్డ్ పోటీలను ప్రారంభిస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటిస్తారు. పోటీదారులను తెలంగాణ కళాకారులు గచ్చిబౌలి స్టేడియంలోకి తీసుకొస్తారు. ఖండాలవారీగా ఒక్కో దేశం వారిని పరిచయం చేస్తారు. మనదేశం తరఫున ప్రాతినిధ్యం వహిస్తున్న నందిని గుప్తా చివరలో వస్తారు. ఈ మేరకు గురువారం రిహార్సల్స్ ప్రారంభమయ్యాయి. శుక్రవారం కూడా కొనసాగనున్నాయి. ప్రారంభ వేడుక తర్వాత వివిధ దేశాల అందాల భామలంతా రాష్ట్రంలోని చారిత్రక, పర్యాటక ప్రదేశాలకు వెళతారు. ఈ నేపథ్యంలో... శంషాబాద్ విమానాశ్రయం సహా హైదరాబాద్ నగరాన్ని, నాగార్జునసాగర్‌లోని బుద్ధవనాన్ని, వరంగల్‌లోని వెయ్యి స్తంభాల ఆలయాన్ని, రామప్పగుడిని, చేనేత కేంద్రం చౌటుప్పల్‌ను ముస్తాబు చేస్తున్నారు. దిల్లీ, ముంబయి, చెన్నై తదితర ఎయిర్‌పోర్టుల్లోనూ ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పోటీల్లో మనదేశం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న నందిని గుప్తాతోపాటు అథెన్నా క్రాస్బీ(అమెరికా), ఎమ్మా మోరిసన్(కెనడా), వాలేరియా కాన్యావో(వెనిజువెలా) వంటి వారు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నారు. పోటీదారుల్లో విద్యార్థులు, వైద్యులు, న్యాయవాదులు, సామాజికవేత్తలు, కళాకారిణులు, ఉద్యమకారిణులు ఉండటం గమనార్హం.

**పోటీలపై యుద్ధం నీడలు**

భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో మిస్ వరల్డ్ పోటీల నిర్వాహక సంస్థ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర ఒత్తిడికి గురవుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఆయా దేశాల నుంచి వచ్చిన వారందరి భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది. అయితే, హైదరాబాద్‌లోని వ్యూహాత్మక సంస్థల భద్రత, సామాన్య ప్రజల రక్షణకు అత్యంత ప్రాధాన్యమివ్వాల్సి ఉంటుంది. ఇలాంటి పరిస్థితుల్లో మిస్ వరల్డ్ పోటీలకు మూడు వారాలపాటు పూర్తిస్థాయి భద్రత పెద్ద సవాలే. ఈ నేపథ్యంలో కేంద్రం అభిప్రాయం ప్రకారం నడుచుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. గురువారం నాటి పరిస్థితులను చూసి పాకిస్థాన్‌లో ఉన్న అమెరికా పౌరులు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని ఆ దేశ అధ్యక్షుడు ట్రంప్ సూచించారు. దాంతో మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్ సైతం పోటీలను కొనసాగిస్తే తలెత్తే సమస్యలపై ఆలోచిస్తోందని, అంతర్జాతీయంగా అభిప్రాయాలను సేకరిస్తోందని, రాష్ట్ర ప్రభుత్వంతోనూ ఎప్పటికప్పుడు చర్చిస్తోందని తెలిసింది.

విమాన సర్వీసులపై ప్రభావం.. మిస్ వరల్డ్ వేడుకలకు 116 దేశాల నుంచి అందాల భామలు రావాల్సి ఉండగా.. గురువారం సాయంత్రానికి 109 మంది వచ్చినట్లు ప్రభుత్వం తెలిపింది. ఇంకా స్పాన్సరర్లు, అంతర్జాతీయ మీడియా రావాల్సి ఉంది. కొందరు పోటీల మధ్యలో చేరుకునేలా ఏర్పాట్లు చేసుకున్నారు. ఇప్పుడు హఠాత్తుగా విమానాల రూట్ల మార్పు, సర్వీసుల రద్దు ప్రభావం సైతం అందాల పోటీలపై ఉంటుందని భావిస్తున్నారు.

# బడాబాబుల ఆక్రమణలపై కఠిన చర్యలు

- మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వ భూములు, పార్కులు, రోడ్లను ఆక్రమించి నిర్మిస్తున్న భవనాలను కూల్చేయాల్సిందేనని హైడ్రాకు ఆదేశాలిచ్చారు. ఆ విషయంలో ఎందరు అడ్డొచ్చినా.. తాను అండగా ఉంటానన్నారు. హైదరాబాద్ తాగునీటి అవసరాలకు ఉపయోగించే గండిపేట, హిమాయత్‌సాగర్ జలాల్లోకి.. ఫామ్‌హౌస్‌ల్లోని మురుగునీటిని కలిపేస్తున్న బడాబాబులను వదలొద్దన్నారు. పూర్వీకులు మనకు అందించిన అద్భుతమైన నగరాన్ని ఆక్రమణల నుంచి రక్షించాలనే ఆలోచనతోనే హైడ్రాను ఏర్పాటు చేశానని సీఎం పేర్కొన్నారు.

**ప్రతిపక్షాలతో జాగ్రత్త**

"కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసినా అడ్డుకోవాలన్నదే ప్రతిపక్షాల లక్ష్యం. ఐటీ టవర్లు కట్టి భూముల ధరలకు విలువ పెంచుదామని.. కంచ గచ్చిబౌలి భూమిని అభివృద్ధి చేస్తుంటే అడ్డుకున్నారు. వాస్తవానికి అక్కడున్న 400 ఎకరాల స్థలాన్ని గత సర్కారు ప్రైవేటు కంపెనీకి ఇచ్చింది. నేను సుప్రీంకోర్టుకు వెళ్లి ఆ భూమిని సర్కారు వశం చేశాను. దావోస్‌లో రూ.2.28 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించాం. ఆయా కంపెనీలకు స్థలాలిచ్చి, పెట్టుబడులకు అవకాశం కల్పిద్దామని ప్రయత్నిస్తే.. ప్రకృతి విధ్వంసం జరుగుతోందని ప్రతిపక్షాలు వివాదం సృష్టించాయి. మరోవైపు.. ప్రకృతిని రక్షించేందుకు మూసీ పొడవునా ఆక్రమణలను తొలగిస్తుంటే గగ్గోలు పెట్టాయి. మూసీ నిద్ర పేరుతో ప్రజలను రెచ్చగొట్టిన నేతలకు.. నిత్యం దుర్వాసన మధ్య జీవిస్తున్న పేదల కష్టాలు తెలియవు. సబర్మతి నదిని అభివృద్ధి చేసుకున్నారు. యమునా, గంగానదిని అభివృద్ధి చేస్తామంటున్నారు. మరి.. మూసీనది అభివృద్ధి జరగొద్దా? ప్రజలు ప్రతిపక్షాల కుట్రల పట్ల జాగ్రత్తగా ఉండాలి. త్వరలోనే మా మంత్రులు, మేయర్, ఇతర నేతలు మూసీ పరీవాహక ప్రాంతాలకు వెళ్తారు. స్థానికులతో మాట్లాడి, వారి అవసరాలను తెలుసుకుంటారు. అవసరమైతే.. ప్రతి 5 కి.మీకు ఓచోట.. ప్రభుత్వ భూమిలో అపార్ట్‌మెంట్లు కట్టి బాధితులందరికీ పునరావాసం కల్పిస్తాం. లేదంటే.. వారడిగింది ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాం" అని రేవంత్‌రెడ్డి తెలిపారు. పేదలకు అండగా అనేక కార్యక్రమాలు చేపట్టామని కమిషనర్ ఎ.వి.రంగనాథ్ హైడ్రా కార్యకలాపాలను సీఎంకు వివరించారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, బల్దియా మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, హోంశాఖ ముఖ్యకార్యదర్శి రవిగుప్తా, పురపాలకశాఖ కార్యదర్శి ఇలంబర్తి, బల్దియా ఉపమేయర్ శ్రీలతారెడ్డి పాల్గొన్నారు. రాష్ట్రప్రభుత్వం హైడ్రాను గత ఏడాది జులై 19న ఏర్పాటు చేయగా.. నాటి నుంచి 8 వేలకు పైగా ఫిర్యాదులను స్వీకరించామని సీఎంకు హైడ్రా నివేదించింది. "13 పార్కులు, 20 చెరువులు, 7 ప్రభుత్వ భూములు కలిపి మొత్తం 450 ఎకరాల భూములను ఆక్రమణల నుంచి రక్షించాం. చెరువుల ఎఫ్‌టీఎల్(పూర్తిస్థాయి నీటిమట్టం) గుర్తింపునకు జాతీయ రిమోట్ సెన్సింగ్ ఏజెన్సీ(ఎన్‌ఆర్‌ఎస్‌ఏ)తో ఒప్పందం చేసుకున్నాం. ఆరు చెరువుల పునరుజ్జీవ కార్యక్రమం మొదలైంది. విపత్తుల సమయంలో ప్రజలకు సత్వరసాయం అందించాలన్న లక్ష్యంతో 30 డీఆర్‌ఎఫ్ బృందాలను 72కు పెంచాం. ఇప్పటివరకు వర్షాలు, అగ్ని ప్రమాదాలు, ఇతరత్రా సందర్భాల్లో 3,659 ఫిర్యాదులను పరిష్కరించాం" అని హైడ్రా వివరించింది. హైడ్రా చేపట్టిన కార్యక్రమాలను తెలిపే పుస్తకాన్ని రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. విపత్తు స్పందన బృందాల(డీఆర్‌ఎఫ్) కోసం ట్రక్కులు, మినీ బస్సులు, ఇతర వాహనాలు, ద్విచక్రవాహనాలను సీఎం జెండా ఊపి ప్రారంభించారు.

# శ్రీసిటీకి విమానాశ్రయంతో డైరెక్ట్ కనెక్టివిటీ ఇస్తాం

అంతర్జాతీయస్థాయి గృహోపకరణాల తయారీ సంస్థ ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ శ్రీసిటీ యూనిట్‌కు మంత్రి నారా లోకేశ్ ఇవాళ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.... ఎల్‌జీ యూనిట్ నిర్మాణానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఇక్కడ అనుబంధ యూనిట్లతో పాటు ఎల్‌జీ సిటీ నిర్మించాలని కోరారు. రాబోయే నాలుగేళ్లలో శ్రీసిటీకి తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయంతో డైరెక్ట్ కనెక్టివిటీ కల్పిస్తామని తెలిపారు. పరస్పర విశ్వాసం, ఉమ్మడి శ్రేయస్సు, ప్రపంచాన్ని అనుసంధానించే సమష్టి లక్ష్యంతో కూడిన ఈ భాగస్వామ్యాన్ని కొనసాగిద్దామని ఎల్‌జీ సంస్థ ప్రతినిధులతో మంత్రి అన్నారు. ఒక ప్రతిష్ఠాత్మకమైన యూనిట్ ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్‌ను ఎంచుకున్న ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ కు ధన్యవాదాలు తెలియజేశారు. ఎల్‌జీ ఫ్యాక్టరీ ప్రతి యువ ఇంజనీర్, ప్రతి ఆశావహ సాంకేతిక నిపుణుడు, ప్రతి వ్యవస్థాపకుడికి కలల కర్మాగారంగా మారబోతోందని ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. భారత్‌లో కొరియా రాయబారి లీ సియాంగ్ హో మాట్లాడుతూ... గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో ఆంధ్రప్రదేశ్‌లో తమ దేశానికి చెందిన కియా కంపెనీ ఏర్పాటైందని, ఇప్పుడు ఎల్‌జీ వస్తోందని గుర్తు చేశారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు అన్నివిధాలా సహాయ, సహకారాలు అందిస్తున్న చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ హాంగ్ జు జియోన్, భారత్ లో కొరియన్ రిపబ్లిక్ రాయబారి లీ సియాంగ్ హో, ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ హోం సొల్యూషన్స్ సీఈఓ జేచియోల్ లియు, ఎకో సొల్యూషన్స్ సీఈఓ జే సంగ్ లీ, సీడాప్ చైర్మన్ దీపక్ రెడ్డి, జిల్లాపరిషత్ చైర్మన్ జి. శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు బొజ్జల సుధీర్ రెడ్డి, గాలి భాను ప్రకాశ్, పులివర్తి నాని, కోనేటి ఆదిమూలం, ఏపీ ఐటీ, ఎలక్ట్రానిక్స్ సెక్రటరీ కాటంనేని భాస్కర్, కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఏపీఐఐసీ వైస్ చైర్మన్ అభిషిక్త్ కిశోర్, కాన్సులేట్ జనరల్ (ఏపీ, తెలంగాణ) చుక్కపల్లి సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

# దయచేసి భారత్ నుంచి పాకిస్థాన్‌ను కాపాడండి

పహల్గామ్‌లో ఇటీవల జరిగిన ఉగ్రదా డి అనంతరం భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరాయి. ఈ నేపథ్యంలో ఇరు దేశాల మధ్య దాడులు, ప్రతిదాడులు చోటుచేసుకుంటున్నాయి. నిన్న ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసిన భారత్, నేడు పాక్ గగనతల రక్షణ వ్యవస్థలపై విరుచుకుపడింది. లాహోర్, ఇస్లామాబాద్, కరాచీ, గుజ్రాన్‌వాలా సహా మొత్తం 12 నగరాలపై డ్రోన్లు కలకలం రేపాయి. ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో పాకిస్థాన్ ఎంపీ ఒకరు వారి పార్లమెంటులో ఒకింత కన్నీటి పర్యంతమయ్యారు.

ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో, పాకిస్థాన్ పార్లమెంట్‌లో సదరు పార్లమెంట్ సభ్యుడు కన్నీటిపర్యంతమైన దృశ్యాలు సామాజిక మాధ్యమంలో వైరల్ అయ్యాయి.

సదరు ఎంపీ పార్లమెంట్‌లో మాట్లాడుతూ, "దయచేసి భారత్ నుంచి పాకిస్థాన్‌ను కాపాడండి. మిమ్మల్ని వేడుకుంటున్నాను" అని రోదిస్తూ అభ్యర్థించారు. "ఇది మా తప్పిదమో, మా లోపమో, లేదా మరేదైనా కారణమో తెలియదు కానీ, ప్రస్తుతం మమ్మల్ని అన్నిచోట్లా నిందితుల్లా పరిగణిస్తున్నారు. మనమందరం దేవుడిని క్షమాపణ కోరాలి" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## నైపుణ్య శిక్షణ.. ఉద్యోగావకాశాలు

- మొదటి పేజీ తరువాయి

ఉన్న 3 వేలకు పైగా కంపెనీలు.. శిక్షణ పొందినవారిలో ప్రతిభావంతులను ఎంపిక చేసుకొని ఉద్యోగావకాశాలు కల్పిస్తాయి. విద్యా సంస్థలకు.. పరిశ్రమలకు మధ్య అంతరాన్ని తగ్గించడంలో ఈ ఒప్పందం దోహదపడుతుందని ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. సచివాలయంలో శ్రీధర్‌బాబు సమక్షంలో జేఎన్‌టీయూహెచ్ ఉపకులపతి టి.కిషన్‌కుమార్‌రెడ్డి.. టీసీఎస్ అయాన్ బిజినెస్ హెడ్(స్కిల్ ఎడ్యుకేషన్) స్మృతి ముల్యే ఎంఓయూపై సంతకం చేశారు. టీసీఎస్ అయాన్ గ్లోబల్ హెడ్ వెంగుస్వామి రామస్వామి టెలికాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

**మైలురాయిగా నిలుస్తుంది..**

గ్రామీణ యువతకు ఉద్యోగాలకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానంపై శిక్షణ అందించడంలో ఈ ఒప్పందం మైలురాయిగా నిలుస్తుందని మంత్రి చెప్పారు. "భారతీయ యువతలో ఉద్యోగ నైపుణ్యాలు.. 2023లో 44.3 శాతం నుంచి 2024లో 42.6 శాతానికి తగ్గడం ఆందోళన కలిగించే అంశం. సగం మంది గ్రాడ్యుయేట్లు కూడా ఇప్పుడు ఉద్యోగ మార్కెట్‌లో డిమాండ్లకు తగ్గట్టుగా సిద్ధంగా లేరు. ఇది విద్యార్థులు, విద్యా సంస్థలు, పరిశ్రమలు, ప్రభుత్వం పనితీరును ప్రభావితం చేస్తుంది. రాష్ట్రంలో ఈ పరిస్థితి రాకుండా ఉండేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నాం. టీసీఎస్ అయాన్‌తో కలిసి మంథని జేఎన్‌టీయూలో విద్యార్థులకు అవసరమైన సాంకేతిక శిక్షణ ఇచ్చి, ఉద్యోగాలకు పోటీపడేలా సిద్ధం చేస్తున్నాం. ఈ సంస్థకు అనుబంధంగా ఉన్న 3 వేలకు పైగా కంపెనీల్లో వారికి ఉద్యోగావకాశాలూ లభిస్తాయి. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ' ద్వారా యువతకు నైపుణ్య శిక్షణ అందిస్తున్నాం" అని శ్రీధర్‌బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటీ శాఖ సలహాదారు సాయికృష్ణ, టీసీఎస్ సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

## మిర్చి క్వింటాకు రూ.10,374

- మొదటి పేజీ తరువాయి

సాయంగా అందిస్తుందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు. ఈమేరకు ఆయన గురువారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. "రాష్ట్రంలోని ఖమ్మం, మహబూబ్‌నగర్, జోగులాంబ గద్వాల, భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, సూర్యాపేట, వరంగల్, హనుమకొండ, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో ఎక్కువగా మిర్చి సాగుచేస్తారు. సాగు ఖర్చులకన్నా మార్కెట్ ధర తక్కువగా ఉన్నందున రైతులు నష్టపోతున్నారని ఏప్రిల్ 4న కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు లేఖ రాసి ఆదుకోవాలని కోరాను. అందుకు స్పందించిన కేంద్ర వ్యవసాయశాఖ 2024–25లో తెలంగాణలో ఉత్పత్తి అయిన 6,88,540 మెట్రిక్ టన్నుల్లో 25 శాతానికి ఎంఐఎస్ వర్తింపజేస్తామని హామీ ఇచ్చింది. మార్కెట్–విక్రయ ధరల మధ్య ఉన్న వ్యత్యాసాన్ని తొలుత రాష్ట్రప్రభుత్వం రైతుల ఖాతాలో జమచేస్తే కేంద్రం అందులో 50% మొత్తాన్ని రాష్ట్రాలకు తిరిగి చెల్లిస్తుంది. ఈ పథకాన్ని కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు 50% చొప్పున భరించాల్సి ఉంటుంది. ఏపీఎంసీల్లో విక్రయించే మిర్చికి మాత్రమే ఈ పథకం కింద ప్రయోజనం లభిస్తుంది. కొన్నిచోట్ల దళారులు క్వింటా మిర్చిని రూ.5–6 వేలకే కొనుగోలు చేస్తూ రైతులను మోసం చేస్తున్నట్లు తెలియడంతో కేంద్రం ఈ మేరకు చొరవ తీసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా దీనిపై దృష్టిసారించి మిర్చి రైతులకు నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలి" అని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఎంఐఎస్ మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ పథకాన్ని తెలంగాణలో అమలుచేయడానికి కేంద్రం సంసిద్ధత వ్యక్తంచేసిందని, ఈ మేరకు చర్యలు తీసుకోవాలని కోరుతూ కేంద్ర వ్యవసాయశాఖ ప్రభుత్వానికి లేఖ రాసినట్లు చెప్పారు.

## గిరిజనులకు వరం.. ఇందిరా సౌరగిరి జలవికాసం

- మొదటి పేజీ తరువాయి

మన్ననూరులో సీఎం రేవంత్‌రెడ్డి ఈ నెల 18న ఈ పథకాన్ని ప్రారంభించనున్నారని తెలిపారు. సచివాలయంలో డిప్యూటీ సీఎం భట్టి గురువారం ఇందిరా సౌరగిరి జల వికాసం పథకంపై అధికారులతో సమీక్ష నిర్వహించి మాట్లాడారు. "గిరిజనులకు ఆర్వోఎఫ్ఆర్ చట్టం కింద కేటాయించిన భూములను పూర్తిస్థాయిలో సాగులోకి తీసుకురావాలి. వారిని ఆర్థికంగా బలోపేతం చేయాలన్న లక్ష్యంతో రూ.12,600 కోట్లతో ఈ పథకాన్ని చేపడుతున్నాం. వచ్చే ఐదేళ్లలో 2.10 లక్షల మంది రైతులకు 6 లక్షల ఎకరాల్లో సాగునీటిని అందించడానికి సౌరగిరి జలవికాస పథకం ఉపయోగపడుతుంది. దేశంలోని ఏ రాష్ట్రం కూడా పోడు భూములను సాగు చేసుకోవడానికి భారీగా నిధులు కేటాయించలేదు. ప్రభుత్వం ఈ పథకం కింద ఎంపిక చేసిన గ్రామాల్లో జల వనరుల కోసం జియోలాజికల్ సర్వే, బోర్లు వేయడం, సోలార్ పంపుసెట్లు బిగించడం, ప్లాంటేషన్, డ్రిప్ ఏర్పాటు తదితర పనులను చేపడుతుంది. అవకాడో, వెదురు, దానిమ్మ, డ్రాగన్, అంజీర్ వంటి పంటల సాగు, ప్రకృతిసిద్ధమైన సేద్యంపై గిరిజనులకు అవగాహన కల్పించాలి. పథకం అమలులో ఐటీడీఏ ప్రాజెక్టు, విద్యుత్తు, ఉద్యాన శాఖల అధికారుల పాత్ర కీలకం" అని భట్టి పేర్కొన్నారు. సమీక్షలో ఇంధన శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, వ్యవసాయ, గిరిజన సంక్షేమ శాఖల కార్యదర్శులు రఘునందన్‌రావు, శరత్, డిప్యూటీ సీఎం ప్రత్యేక కార్యదర్శి కృష్ణభాస్కర్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖపై జగన్ ప్రభుత్వం రూ. 1.25 లక్షల కోట్ల అప్పు చేసింది

:దేశ భద్రత విషయంలో ప్రజలందరూ ఏకతా టిపై నిలుస్తుంటే, రాష్ట్ర ప్రగతి విషయంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ కు మాత్రం ఆసక్తి ఉండటం లేదని రాష్ట్ర మంత్రి గొట్టిపాటి రవికుమార్ తీవ్రస్థాయిలో విమర్శిం చారు. జగన్ తన సొంత ప్రచార సాధ నాల ద్వారా నిరాధారమైన వార్తలను వ్యాప్తి చేస్తున్నారని, అయితే ప్రజలు ఇటువంటి తప్పుడు ప్రచారాలను విశ్వసించరని ఆయన స్పష్టం చేశారు.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పీక్ అవర్స్‌లో యూనిట్ విద్యుత్‌ను రూ. 9.38 చొప్పున కొనుగోలు చేశారని మంత్రి గుర్తుచేశారు. ప్రస్తుత ప్రభుత్వం అత్యవసర సమయాల్లో కూడా యూనిట్‌ను కేవలం రూ.4.60కే సమకూర్చుకుంటోందని ఆయన వివరించారు. జగన్ ప్రభుత్వం యూనిట్‌ను రూ.5.12కు కొనుగోలు చేసేందుకు ఒప్పందం కుదుర్చుకుందని, అయితే సెకీ నుంచి రూ. 2.49కే కొనుగోలు చేసిందనడంలో వాస్తవం లేదని గొట్టిపాటి పేర్కొన్నారు."రాష్ట్ర ప్రభుత్వం తాజాగా కుదుర్చుకున్న యాక్సిన్ రెన్యూవబుల్ ఎనర్జీ – బ్రూక్‌ఫీల్డ్ ఒప్పందం ద్వారా ప్రజలకు గణనీయమైన ప్రయోజనం చేకూరుతుంది" అని మంత్రి తెలిపారు. ఈ ఒప్పందం ప్రకారం, యాక్సిన్–బ్రూక్‌ఫీల్డ్ సంస్థ రైతుల నుంచి 1,700 ఎకరాల భూమిని లీజుకు తీసుకుంటుందని, ఎకరాకు రూ. 31 వేల చొప్పున లీజు చెల్లించేలా అంగీకారం కుదిరిందని ఆయన వెల్లడించారు. ప్రతి రెండేళ్లకు లీజు మొత్తాన్ని 5 శాతం పెంచేలా కూడా ఒప్పందంలో పొందుపరిచారని గొట్టిపాటి వివరించారు.గత జగన్ ప్రభుత్వం విద్యుత్ శాఖను రూ.1.25 లక్షల కోట్ల అప్పుల ఊబిలో ముంచిందని మంత్రి ఆరోపించారు. ఆ ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీల భారాన్ని ప్రజలు ఇప్పటికీ మోయాల్సి వస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిలో పెట్టేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు.

## వారంలోనే మట్టుపెట్టే సత్తా భారత్ కి ఉంది.

- ప్రధానిమోథీ నిర్ణయం ప్రశంసనీయం.
- బిజెపి పార్టీ జిల్లా నాయకులు కొప్పుల యాదిరెడ్డి వర్కుడు పెళ్లి గ్రామం.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మే 8.** ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆపరేషన్ సిందూర్ భారత దేశ గౌరవాన్ని , సార్వభౌమత్వాన్ని ప్రపంచ పటముపై మరోసారి నిలిపిందన్నారు. భారత్ దాడి చేస్తే పాకిస్తాన్ కేవలం వారం రోజుల్లోగా మూడు ముక్కలైపోతుందన్నారు. ఇప్పటికే నీరు ఆపివేయడంతో ఆహారం కొరత పాకిస్తాన్ అస్తవ్యస్తంగా ఉందన్నారు. ఆర్థికంగా దిగజారిపోతున్నప్పటికీ శాంతి కోరుకునే భారతదేశంపై ఉగ్రవాదులతో రెచ్చగొట్టిస్తున్న పాకిస్తాన్ పై యుద్ధం జరగాల్సిందేనని. పాకిస్తాన్ టెర్రరిస్టులను పికిలించడం మాత్రమే కాదని, ఆ దేశాన్ని పూర్తిగా విచ్ఛిన్నం చేయాలని అన్నారు. పహేల్గాం దాడికి భారతదేశం సాహసోపేతంగా తగిన ప్రతీకారం తీర్చుకుందనీ, మన ప్రధాని నరేంద్ర మోడీ కి అన్ని పార్టీల నుండి పూర్తి మద్దతు ఉందన్నారు. మన దేశ సరిహద్దుల్లో ఉన్న ఎస్ యు 400, మిస్సైల్, విరాట్ వంటి శక్తివంతమైన ఆయుధ బలగాలు సిద్ధంగా ఉన్నాయన్నారు. కనీసం ఫ్యూల్ కూడా సరిపోలేని పాకిస్తాన్.. భారత్ ను ఎదుర్కోలేక దొంగ దెబ్బ తీయాలని చూస్తుంది అన్నారు. 1971లో పాకిస్తాన్ భారత్ యుద్ధంలో రెండు సబ్మెరైన్లు మట్టుపెట్టామన్నారు. అంతకుమించి పది రెట్లు శక్తివంతంగా తయారైన భారత్ అత్యంత టెక్నాలజీ తో కూడిన యుద్ధ విమానాలు, నౌకలు, రాఫెల్స్, ఇంకా సైన్య, బలం ఉందన్నారు. పాకిస్తాన్ మరొకసారి భారత పై కన్నెత్తి చూడకుండా చేయాలని అన్నారు. .

## ఇందిరమ్మ ఇండ్లు పారదర్శకంగా ఎంపిక చేయాలి.

- బిజెపి పార్టీ జిల్లా నాయకులు కందుల తానేష్ గౌడ్ సంఘం గ్రామం.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మే 8.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని సంఘం గ్రామంలో బిజెపి పార్టీ జిల్లా నాయకులు కందుల తానేష్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.

వలిగొండ మండల పరిధిలోని అన్ని గ్రామాలలో నిరుపేదలుగా ఉన్న అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని.

ఎంపిక విషయంలో ఎలాంటి అవకతవకలు జరగవద్దని ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక విషయంలో నిరుపేదలకు అన్యాయం జరగవద్దని. ఇల్లు లేని నిరుపేదలకు ఎలాంటి షరతులు లేకుండా ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని మీడియా ద్వారా కోరినారు.

## శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకున్న మంత్రి పొంగులేటి దంపతులు.

- భద్రాద్రి రామయ్యను దర్శించుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దంపతులు, ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు దంపతులు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మే 08,** భద్రాచలంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి వివాహ వార్షికోత్సవం సందర్భంగా శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి , సతీమణి మాధురి మరియు భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, సతీమణి ప్రవీణ.అనంతరం మంత్రి వివాహ వార్షికోత్సవం సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి చిత్రపటాన్ని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు దంపతులు బహూకరించి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు...

## స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఇంకుడు గుంతల ఏర్పాటు.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మే 08,** అవకాశం ఉన్న ప్రతి బ్యాంక్ బ్రాంచ్ లోనూ ఇంకుడు గుంత ఏర్పాటు చేయాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ మేనేజర్ సత్యనారాయణ అన్నారు. భూగర్భ జలాల పరిరక్షణకు ఈ ఇంకుడు గుంతలు ఎంతగానో ఉపయోగ పడతాయని, నీటి వనరుల సంరక్షణ భావితరాలకు శ్రీరామ రక్ష అని ఆయన అన్నారు. ఎస్.బి.ఐ. రుద్రాంపూర్ బ్రాంచ్ లో ఇంకుడు గుంత తవ్వే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ ఈశ్వర్ రావు, లీడ్ బ్యాంక్ మేనేజర్ రామిరెడ్డి, హెచ్.ఆర్. మేనేజర్ రాములు, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

# సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారుడు డివి శంకర్రావును అభినందించిన మంత్రి పొంగులేటి.


- భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ రామిరెడ్డి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మే 08,** భద్రాచలంలో రెవెన్యూ శాఖ మంత్రి వివిధ ప్రారంభోత్సవ కార్యక్రమాలకు విచ్చేసిన సందర్భంలో భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారుడు డివి శంకర్రావుని అభినందించి ఘనంగా సన్మానించారు

హైదరాబాదు లోని మేడ్చల్ లో 3,4 తారీకులలో జరిగిన రాష్ట్ర స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో, భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ లో పవర్ లిఫ్టింగ్ ప్రాక్టీస్ చేస్తున్న రిటైర్డ్ ఎస్బిఐ మేనేజర్ డివి శంకర్రావు బంగారు పతకం సాధించడం జరిగింది. పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ట్రేజరర్ మహంతి వెంకట కృష్ణాజి రజిత పతకం ను సాధించడం జరిగింది. ఈ విషయాన్ని పొంగులేటి పర్యటనలో ఉన్న సమయంలో స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి తెలియపరిచిన సందర్భంలో అసోసియేషన్ జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు భోగాల శ్రీనివాస్ రెడ్డి ద్వారా వారిని పిలిచి అభినందించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ డివి శంకర్రావుకి 73 సంవత్సరాల వయసు లో బైపాస్ సర్జరీ అయినా కూడా పట్టుదల కార్యదీక్షతో పవర్ లిఫ్టింగ్ లో మూడు నెలల సమయం లోనే ఓనమాలు తో ప్రారంభించి ఖమ్మం లో జరిగిన రెండు జిల్లాల స్థాయి బెంచ్ ప్రెస్ పోటీల లో బంగారు పతకము , మరియు మూడు నాలుగు తారీకులలో హైదరాబాద్ మేడ్చల్ లో జరిగిన తెలంగాణ రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ పోటీలలో కూడా బంగారు పతకం సాధించడం జరిగింది. అతి తక్కువ కాలంలోనే ఇంతటి విజయానికి కారణమైన, భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ జివి రామిరెడ్డిని, మరియు అసోసియేషన్ సభ్యులైన, డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, మహంతి వెంకట కృష్ణాజి, గూగులోతు శోభ నాయక్ లను కూడా ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు, పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు భోగాల శ్రీనివాసరెడ్డి, జిల్లా జనరల్ సెక్రెటరీ జివి రామిరెడ్డి వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్ , మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మే 08,** కొత్తగూడెం నియోజకవర్గం వ్యాప్తంగా గురువారం జరిగిన పలు శుభకార్యాలకు కొత్తగూడెం తాజా మాజీ మునిసిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి హాజరయ్యారు. లక్ష్మీదేవి పల్లి మండలం హేమచంద్రపురం గ్రామంలో కొలువైన "శ్రీ వాల్మీకి వెంకటేశ్వర స్వామి లక్ష్మీ భూదేవి ఉభయ నాంచారుల" ఆలయంలో తిరు కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించగా.. ఈ వేడుకలకు హాజరై.. వేద పండితులు నిర్వహించిన సామూహిక వివాహ మహోత్సవం ద్వారా ఒకటైన పాతిక జంటలను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు కాపు సీతాలక్ష్మిని పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. సామూహిక వివాహం ద్వారా ఏకమైన జంటలకు ఆమె వివాహ ధృవీకరణ పత్రాలను అందజేశారు. కొత్తగూడెం టౌన్ కు చెందిన దామెర ఓమేష్ లలితా దంపతుల కుమార్తె పావని పెళ్లి కుమార్తె వేడుకకు హాజరై పట్టు వస్త్రాలు అందజేసి ఆశీర్వదించారు. అనంతరం కొత్తగూడెం కేసిఓఏ క్లబ్లో నిర్వహించిన ఏకు రాయమల్లు సుమభాను దంపతుల కుమారుడు చరిత్ రాజ్ దుర్గా అనిత వివాహ వేడుకకు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. పాల్వంచ తెలంగాణ ఫంక్షన్ హాల్లో జరిగిన భట్టు మురళి మంజుల దంపతుల కుమార్తె విజయలక్ష్మి వినయ్ దంపతులను ఆశీర్వదించారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మూడ్ జయరాం, బీఆర్ఎస్ మైనారిటీ సెల్ నాయకుడు ఖాజా భక్షా,పూర్ణచందర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నిరు పెద కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన మండల అధ్యక్షులు వడ్ల నవీన్



**మే 08 ( సీ కే న్యూస్) చేగుంట :** చేగుంట మండల్ కాన్యారం గ్రామం లో ఇటీవల వడ్డే హరి మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబానికి పరామర్శించి వారి కుటుంబానికి దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ 50కిలోల బియ్యం ఆర్థిక సహాయం అందజేశాడు .ఈ కార్యక్రమంలో మైనారిటీ సెల్ అధ్యక్షులు తయ్యాబ్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్, కన్యరా%శీ% కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు విఠల్, సోమ్ల తండ కాంగ్రెస్ అధ్యక్షులు రాజు, రాంపూర్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు చాకలి అశోక్, సీనియర్ నాయకులు కాశబోయిన శ్రీనివాస్, బాధ్య నాయక్ , జెల్సింగ్ నాయక్,నవీన్ నాయక్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లిని దర్శించుకున్న రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మే 08,** పాల్వంచ మండలం, కేశవాపురం జగన్నాథపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనం దుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) శుక్రవారం తెలంగాణ రాష్ట్ర సమాచార, రెవెన్యూ, హౌజింగ్ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి కుటుంబ సమేతంగా శ్రీ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థాన సాంప్రదాయం ప్రకారం వేదవండితులు, అర్చకులు, దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి, పాలక మండలి వారు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. వీరికి పూజల అనంతరం అర్చకులు ఆశీర్వచనం ఇవ్వగా దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు శ్రీ అమ్మవారి శేషవస్త్ర ప్రసాదంను అందించారు. వీరి వెంట పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, జిల్లా డిఎంహెచ్ఓ డాక్టర్ సుకృత అమ్మవారిని దర్శించుకొని పూజలో పాల్గొన్నారు.

### పెద్దమ్మతల్లికి ఘనంగా సువర్ణ పుష్పార్చన.

శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో గురువారం ను పురస్కరించుకొని అమ్మవారికి 108 సువర్ణ పుష్పముల తో వైభవముగా సువర్ణ పుష్పార్చన నిర్వహించబడినది. ఇందులో భాగంగా అమ్మవారికి హారతి, మంత్రపుష్పం, నివేదన తదితర ప్రత్యేక పూజలు అర్చకులచే నిర్వహించబడినవి. అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించి తీర్థ ప్రసాదములు స్వీకరించినారు. ఇట్టి కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి, పాలకమండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు చీకటి కార్తీక్, పెండ్లి రామిరెడ్డి, భూక్యా గిరిప్రసాద్, చెవుగాని పాపారావు, చెరుకూరి శేఖర్ బాబు, ధర్మరాజుల నాగేశ్వరరావు, శనిగారపు శ్రీనివాసరావు, దుగ్గిరాల సుధాకర్, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

### ఈ నెల 10 న ఆలయంలో "శనిత్రయోదశి సందర్భంగా శనిశ్వరునికి తైలాభిషేకం"

"శనిత్రయోదశి" సందర్భంగా తేది 10.05.2025 శనివారం రోజున "శనీశ్వరుడిని తైలాభిషేకం" ఉదయం 9.00గం॥ల నుండి నిర్వహించబడును. జన్మ నక్షత్ర, నామ దోషములు ఉన్నవారు శనిశ్వరునికి తైలాభిషేకం చేయడం ద్వారా దోషములు తొలగిపోయి ఆయురారోగ్య, అష్టైశ్వర్యాలను కలుగచేయును. కావున భక్తులు ఈ పూజలో పాల్గొనగలరు.

పై కార్యక్రమములు దేవస్థానంలో నిర్వహించ బడినవని దేవస్థాన కార్యనిర్వహణాధికారి మరియు పాలకమండలి వారు ఒక ప్రకటనలో తెలియచేశారు.



## భారత్ జోడోయాత్ర ఫలితమే,... బిజెపి కుల గణన నిర్ణయం.

- కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల శ్రీశైలం కురుమ.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మే 8.** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో, మీడియాతో మాట్లాడుతూ.

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడోయాత్ర ఫలితమే, అతని సంకల్పమే దేశంలో జన గణన తో పాటు కుల గణన చేయాలని,భారత్ జూడో యాత్రలో సందర్భంగా రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు గ్రామాల్లో వివిధ కులాల గురించి కూలంకషంగా పరిశీలన జరిపారని అన్నారు, ఈ అంశాన్ని కూలంకషంగా అవగాహన చేసుకుని భారతదేశంలో కుల గణన అత్యంత ఆవశ్యకమని గుర్తించి తన సంకల్పాన్ని ప్రకటించారన్నారు. జన గణనతోపాటు కుల గణన జరుగుతే ఎవరి వాటా ఎంత ఉందో స్పష్టమవుతుందని పేర్కొన్నారని వెల్లడించారు. రాహుల్ గాంధీ సంకల్పం సీఎం రేవంత్ రెడ్డి ఆలోచన తో తెలంగాణలో కుల గణన చేపట్టి విజయవంతమయ్యారని వివరించారు.

అసెంబ్లీలో చారిత్రాత్మక తీర్మానాన్ని ప్రవేశపెట్టి ఆమోదింపజేసి పార్లమెంట్లో సైతం దీనిని ఆమోదించాలని కేంద్రానికి పంపినట్టు తెలిపారు.

అలాగే దేశవ్యాప్తంగా అన్ని పార్టీలను, బీసీ సంఘాలను కూడగట్టి ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. దీనిని గమనించిన బిజెపి ప్రభుత్వం కుల గణన విషయాన్ని పక్కన పెడితే ప్రజలు ఊరుకోరనీ, తమ పరిస్థితి ఘోరంగా ఉంటుందని భావించి తప్పనిసరి పరిస్థితుల్లో ఈరోజు జన గణన చేపడతామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని పేర్కొన్నారు. తమ అగ్రనేత రాహుల్ గాంధీ సంకల్పానికి అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం అనుకూలంగా నిర్ణయం చేసినందుకు బిజెపి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు వెల్లడించారు. జన గణనలో కుల గణన చేస్తామని చెప్పామని దాన్ని చేసి చూపించామని అన్నారు. దీనికి ప్రధాన కారకులైన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య భోనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు.

# వికటించిన వైద్యం....
# పెబ్బేరు జనని హాస్పటల్ వలన మహిళా మృతి......




**పెబ్బేరు మే/ 8:**పెబ్బేర్ పట్టణానికి చెందిన ఫిరోజ్ భార్య 50 సంవత్సరాలు, ఏప్రిల్ 24 తేదిన పెబ్బేరు జనని హాస్పటల్ కి చూపించుకోవడానికి వెళ్ళగా వైద్యుడు గర్భసంచి ఆపరేషన్ చేయించుకోవాలి అని సూచించగా , జనని హాస్పటల్ వైద్యుడు ఎన్. జయచంద్ర రెడ్డి ఆపరేషన్ చేస్తుండగా పేషెంట్ కి మధ్యలో ఫిట్స్ రావడంతో వెంటనే కర్నూల్ మేడి కవర్ హాస్పటల్ కి తనే స్వయంగా అంబులెన్స్ లో తీసికెళ్ళి వైద్యం చేయించి ,వైద్యం ఖర్చు ఎనిమిది లక్షల రూపాయలు చెలించారని పేషెంట్ బంధువులు చెప్పడం జరిగింది..

డాక్టర్ వివరణ:- ఆమె ఇంతకు ముందు నుంచే ఫిట్స్ తో బాధపడుతుందని, మాకు ఎవరు చెప్పలేదు కానీ ఆపరేషన్ చేస్తుంటే మధ్యలో ఆమెకు ఫిట్స్ రావడం వలన కర్నూలు మేడి కవర్ హాస్పటల్ తనే రెఫర్ చేశానని మరియు పేషెంట్ సంబంధించిన బిల్లు మేము కట్టామని చెప్పుకు రావడం జరిగింది. గత కొన్ని రోజులనుంచి మేడి కవర్ హాస్పటల్ లో వైద్యం జరిగిన తర్వాత ఈరోజు ఆమె మృతి చెందడం జరిగింది.

పేషెంట్ యొక్క వైద్య ఖర్చును మీరెందుకు కట్టారని డాక్టర్ నీ ప్రశ్నించగా ,మానవత దృక్పథంతో కట్టానని వివరణ ఇచ్చారు.. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నది.

## ఎన్ హెచ్ 44 రహదారి పక్కన మహిళా మృతదేహం లభ్యం






**మే 08 ( సీ కే న్యూస్) చేగుంట :**రామయంపేట సిఐ సమాచార ప్రకారం చేగుంట మండల్ చిన్న శివునూర్ వడియారం గ్రామ, పరిధిలోగల గల ఎన్ హెచ్ 44 జాతీయ రహదారి పక్కన గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం ఉన్నట్లు పోలీసులకు సమాచారం రావడంతో, సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు రహదారి పక్కన మహిళ శవాన్ని కాల్చి చేసినట్టు ఉండడంతో, మహిళా, మృత దేహాన్ని, గుర్తుపట్టలేని స్థితిలో ఉండడంతో మృతదేహాన్ని చేగుంట స్థానిక ఎస్సై చైతన్యకుమార్ రెడ్డి పరిశీలించారు, గుర్తు తెలియని మహిళ శవం ఉన్నట్లు రామయంపేట సీఐ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటరాజాగౌడ్ కు సమాచారం అందించడంతో విషయం తెలుసుకున్న సీఐ సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు, అనంతరం రామాయంపేట సిఐ వెంకటరాజ గౌడ్ మాట్లాడుతూ గుర్తుతెలియని మహిళ మృతదేహం ఉన్నట్లు సమాచారం రావడంతో సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి విచారణ చేపట్టడం జరిగింది, మహిళ వయస్సు సుమారు 35 నుంచి 40 సంవత్సరాల వయస్సు ఉంటుందని, కాళ్లకు కడియాలు ఉన్నాయి, ఎవరైనా తప్పిపోయినట్లు ఉంటే చేగుంట స్థానిక పోలీసులను సంప్రదించాలని వారు కోరారు,ద

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్



**తల్లాడ మే 8 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:**తల్లాడ మండలం-నూతన్ కాల్ గ్రామానికి చెందిన ఇలాసారపు

నరసింహారావు కుమారుడుని నిశ్చితార్థ వేడుకలో కాబోయే వధూవరులు అనిల్-జయశ్రీ లను కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి %ూవీజ% చైర్మన్ దోమ ఆనంద్ బాబు, తల్లాడ మండలం కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్, తల్లాడ మండలం కాంగ్రెస్ నాయుకులు,గ్రామ నాయుకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారత సైన్యం కు శుభాకాంక్షలు తెలియజేసిన వాసిరెడ్డి మురళి.



**భారత సైన్యానికి ప్రభుత్వానికి అండగా ఉంటాం.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / చుంచుపల్లి ప్రతినిధి, ( సాయి కౌశిక్),మే 08,**పాకిస్తాన్ లోని ఉగ్రవాదుల స్థావరాలపై భారత సైన్యం నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడంతో భారత సైన్యానికి మద్దతు తెలుపుతూ గురువారం విద్యానగర్ సిపిఐ పార్టీ కార్యాలయంలో సిపిఐ పార్టీ చుంచుపల్లి మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చుంచుపల్లి మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి మాట్లాడుతూ పెహల్గామ్ ఉగ్ర దాడులకు ప్రతీకారంగా ఉగ్రవాద నిర్మూలనకు భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ దేశ భద్రత కు నిదర్శనం అన్నారు. సైన్యం నిర్వహించిన దాడులు దేశం గర్వపడేలా చేశాయన్నారు. ఈ సందర్భంగా భారత సైనికులకు ప్రభుత్వాలకు అండగా ఉంటామని దేశంలో ని ప్రతి పౌరుడు భారత సైనికులకు అండగా అందరం ఐక్యంగా నిలబడాలని పిలుపునిచ్చారు. చుంచుపల్లి మండలం నుండి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఎటువంటి సహకారాన్ని అయినా అందిస్తామని ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సలిగంటి శ్రీనివాస్ సీపీఐ నాయకులు డి. వెంకన్న జి. వీరస్వామి తోట రాజు బండారి మల్లయ్య కృష్ణయ్య చావా శ్రీను పాలమూరు శ్రీనివాసు భూక్యా జనార్దన్ భాగం మాధవరావు రాంజీ కృష్ణయ్య భాగం మహేశ్వర రావు తదితర నాయకులు పాల్గొన్నారు.

# భారత్ దాడి చేస్తే పాకిస్తాన్ మూడు రోజుల్లో గా మూడు ముక్కలవుతుంది.

**- బిజెపి పార్టీ జిల్లా నాయకులు కందుల తానేష్ గౌడు సంఘం గ్రామం.**




**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మే 8.**ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆపరేషన్ సిందూర్ భారత దేశ గౌరవాన్ని , సార్వభౌమత్వాన్ని ప్రపంచ పటముపై మరోసారి నిలిపిందన్నారు. భారత్ దాడి చేస్తే పాకిస్తాన్ కేవలం వారం రోజుల్లో గా మూడు ముక్కలైపోతుందన్నారు. ఇప్పటికే నీరు ఆపివేయడంతో ఆహారం కొరత పాకిస్తాన్ అస్తవ్యస్తంగా ఉందన్నారు. ఆర్థికంగా దిగజారిపోతున్నప్పటికీ శాంతి కోరుకునే భారతదేశంపై ఉగ్రవాదులతో రెచ్చగొట్టిస్తున్న పాకిస్తాన్ పై యుద్ధం జరగాల్సిందేనని. పాకిస్తాన్ టెర్రరిస్టులను పికిలించడం మాత్రమే కాదని, ఆ దేశాన్ని పూర్తిగా విచ్ఛిన్నం చేయాలని అన్నారు. పహేల్గాం దాడికి భారతదేశం సాహసోపేతంగా తగిన ప్రతీకారం తీర్చుకుందనీ, మన ప్రధాని నరేంద్ర మోడీ కి అన్ని పార్టీల నుండి పూర్తి మద్దతు ఉందన్నారు. మన దేశ సరిహద్దుల్లో ఉన్న ఎస్ యు 400, మిస్సైల్, విరాట్ వంటి శక్తివంతమైన ఆయుధ బలగాలు సిద్ధంగా ఉన్నాయన్నారు. కనీసం ఫ్యూల్ కూడా సరిపోలేని పాకిస్తాన్.. భారత్ ను ఎదుర్కోలేక దొంగ దెబ్బ తీయాలని చూస్తుంది అన్నారు. 1971లో పాకిస్తాన్ భారత్ యుద్ధంలో రెండు సబ్మెరైన్లు మట్టుపెట్టామన్నారు.

అంతకుమించి పది రెట్లు శక్తివంతంగా తయారైన భారత్ అత్యంత టెక్నాలజీ తో కూడిన యుద్ధ విమానాలు, నౌకలు, రాఫెల్స్, ఇంకా సైన్య, బలం ఉందన్నారు. పాకిస్తాన్ మరొకసారి భారత పై కన్నెత్తి చూడకుండా చేయాలని అన్నారు. .

# సంకల్పాన్ని నెరవేర్చుకోవడానికి ఆర్థిక ఇబ్బందులు అడ్డుకావు.

**"సౌత్ జోన్ జాతీయస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఖమ్మం క్రీడాకారుడు ఎంపిక.**

**"సి కె న్యూస్ ఖమ్మం"**ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం టేకులపల్లి గ్రామానికి చెందిన చావాల .గణేష్ సౌత్ జోన్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు .

ఈనెల 9 నుంచి 12వరకు తమిళనాడు లోని తిరువాన్నమలై లో జరిగే సౌత్ జోన్ జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు ఖమ్మం జిల్లా హ్యాండ్ బాల్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పి రఘునందన్ ప్రకటనలో తెలిపారు. జిల్లా సంయుక్త కార్యదర్శులు సిహెచ్ కృష్ణయ్య, పాముల శ్రీనివాసరావు అభినందలు తెలియజేశారు...



## తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారుడు ఇంట్లో సన్న బియ్యం తో భోజనం చేసిన మంత్రి పొంగులేటి.

- **తెలంగాణ రాష్ట్రం రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.**




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మే 08,**రాష్ట్రంలో ఉన్న నిరుపేదలందరికి పూర్తిస్థాయిలో ఆహార భద్రత కల్పించేందుకు దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సన్నబియ్యం పథకం ఉగాది నుండి ప్రారంభించడం జరిగిందని తెలంగాణ రాష్ట్రం రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

బుధవారం భద్రాచలం పట్టణం లోని అయ్యప్ప కాలనీలో ఎస్సీ మాల కులమునకు చెందిన పిట్టల లక్ష్మీకాంతం, బాబురావు కుటుంబ సభ్యులతో కలిసి సన్న బియ్యంతో తయారు చేసిన వంటకాలను ఆయన చవిచూశారు. తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు తమ గృహానికి భోజనం చేయడానికి రాగానే కుటుంబంలోని సభ్యుల ఆనందానికి అవధులు లేవు. మంత్రివర్యులు వారు మనస్ఫూర్తిగా సన్న బియ్యంతో వండిన ఆహారం మరియు రుచికరమైన కూరలు తయారుచేసి వడ్డించిన ఆహారాన్ని తృప్తిగా భోజనం చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం దేశానికే ఆదర్శమని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి పేద ప్రజలకు మహిళలకు అన్ని వర్గాల ప్రజలకు చేదోడు మగాడుగా ఉంటుందని అన్నారు. ప్రతి పేదవాడి ఆకలి తీర్చేందుకు ఈ సన్నబియ్యం పథకం ఎంతో ఉపయోగ పడుతుందని, మహిళా ఆర్థిక అభివృద్ధి కోసం ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ కంపెనీ పథకం, వడ్డీ లేని రుణాల ద్వారా మహిళలు వివిధ నూతన వ్యాపారాలను ప్రారంభించి ఆర్థికంగా ఎదగాలని అన్నారు. అనంతరం కుటుంబ సభ్యులు చాలా పేదరికంతో కాలం గడుపుతున్నామని ఉండడానికి సొంత ఇల్లు లేక అద్దె ఇంట్లో ఉంటున్నామని మంత్రి దృష్టికి తీసుకురాగా ఆ కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు వచ్చేలా చూడాలని ఎమ్మెల్యేకు సూచించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, ఆర్డీవో దామోదర్ రావు మరియు ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వెంగళరావు కాలనీలో బ్రహ్మంగారి భజన మందిరంలో అన్నదానం.

**ప్రారంభించిన రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మే 08,**వీరబ్రహ్మేంద్రస్వామి 332వ ఆరాధన మహోత్సవాల సందర్భంగా పాల్వంచ మున్సిపాలిటీ పరిధి వెంగళరావు కాలనీలోని శ్రీ శ్రీ శ్రీ మాత గోవిందమాంబ సమేత జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి భజన మందిరంలో గురువారం సుమారు 1000 మంది భక్తులకు అన్నదానం అనంతరం నారాయణ సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాస రావు. ముఖ్య అతిథిగా పాల్గొని పూజలు చేశారు. అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. అన్నదానం ఎంతో పవిత్రమైనది - కొత్వాల.

ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ అన్నదానం కార్యక్రమం ఎంతో పవిత్రమైనది అని అన్నారు. అన్నదానం తొ భాగవత్ సాక్షాత్కారం లభిస్తుందని అన్నారు. భగవంతుని పూజించే ఆరాధించే ప్రతి ఒక్కరూ తమకు తోచిన విధంగా దానం చేయాలని కొత్వాల అన్నారు

ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు దీగుట్ల వెంకటాచారి, అరిగె గోపికృష్ణ, ముత్యాల బ్రహ్మం, బండారు మురళి, పెద్దోజు సతీష్, తూముల రమేష్, జ్వోన్నోజు శంకరాచారి, బెల్లకొండ సుధాకర్, నాంపల్లి వేణు, జుజ్జురి ప్రభాకర్, కాంగ్రెస్ నాయకులు సందు ప్రభాకర్, నందిని తదితరులు పాల్గొన్నారు.ద

## ఒప్పంద ఉద్యోగాలకు దరఖాస్తుల చేసుకోవాలి.

- **జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మే 08,**ఒప్పంద ఉద్యోగాలకు అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. ప్రపంచ బ్యాంకు సహకారంతో కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ర్యాంప్ పథకానికి ఒప్పంద పద్ధతిలో మేనేజర్, సహాయ మేనేజరు పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ జితేష్ వి. పాటిల్, పరిశ్రమల శాఖ జీఎం తిరుపతయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్య ర్థులు ఈ నెల 10వ తేదీలోపు %షషష.అఆఎంఎవ.త్రశీజ.ఱఅ% వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు ఐ డి ఓ సి కార్యాలయంలో ని పరిశ్రమల శాఖ కార్యాలయం లో సంప్రదించాలని సూచించారు.

# భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులలో దరఖాస్తుల స్వీకరణ...

- తహశీల్దార్లు పున్నంచందర్, రాంబాబు లు.
- భూ భారతి చట్టంతో భూ సమస్యలు వేగంగా పరిష్కారం
- బోనకల్ మండలం బోనకల్, పెద్ద బీరవెల్లి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహించిన తహశీల్దార్లు.



**సి కె న్యూస్ ప్రతినిధి బోనకల్:** భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని, గ్రామాల్లో చేపడుతున్న రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తుల స్వీకరిస్తున్నట్లు తహశీల్దార్లు ఏ. పున్నం చందర్, ఆర్. రాంబాబు లు అన్నారు. మంగళవారం బోనకల్ మండలం బోనకల్, పెద్ద బీరవెల్లి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, భూ సమస్యలకు సంబంధించి రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించారు.

ఈ సందర్భంగా తహశీల్దార్లు మాట్లాడుతూ, రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి చట్టాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, నిషేధిత భూములు, ఆర్ఓఆర్ మార్పులు చేర్పులు వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు. రైతులకు, అధికారులకు సులభంగా అర్థం అయ్యేలా సామాన్య, గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి చట్టం ఉందన్నారు.

హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు భూ భారతి లో అవకాశం ఉందన్నారు. పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం లభిస్తుందన్నారు. భూమి హక్కులు ఏ విధంగా సంక్రమించిన మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదు చేయవచ్చన్నారు.

భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టంలో రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని తెలిపారు. భూదార్ కార్డుల జారీ జరుగుతుందన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం లభిస్తుందని తెలిపారు. గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని, మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి, ఎవరైనా ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దుచేసే అధికారం చట్టంలో ఉందన్నారు

హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు, భూమి హక్కులు ఉంది రికార్డులో లేనివారు హక్కుల రికార్డులో నమోదు చేయించుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరం లోగా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.

ఈ సందర్భంగా బోనకల్ గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సులో భూ సమస్యలకు సంబంధించి 58, పెద్ద బీరవెల్లి గ్రామ రెవెన్యూ సదస్సులో 200 దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులకు అధికారులు రశీదులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బోనకల్ మండల ఆర్ఐలు నవీన్, మైథిలి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెబ్బేరు విద్యార్థినిలకు కలెక్టర్ సన్మానం ....



**పెబ్బేరు మే08 (సి కే న్యూస్)** పెబ్బేరు పట్టణంలోని ఆదర్శ కళాశాలకు చెందిన విద్యార్థినిలు ఇంటర్ పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించారు.అందుకుగాను వనపర్తి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం బైపిసిలో పెబ్బేరు పట్టణానికి చెందిన జ్యోతి 434 సాధించింది, ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో కళ్యాణి 988 మార్కులు సాధించగా అత్యుత్తమ ప్రతిభ సాధించినందుకు ఆదర్శ పాఠశాలలో మొదటి ర్యాంకు వచ్చినందున ఆదర్శ కళాశాల విద్యార్థినిలను కలెక్టర్ ఘనంగా సన్మానించి ప్రశంసా పత్రం సిల్డ్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివి మంచి మార్కులు సాధించే విధంగా ముఖ్యంగా పాఠశాల ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో పెబ్బేరు ఆదర్శ కళాశాల ప్రిన్సిపాల్ తూర్పుంటి నరేష్ కుమార్ అధ్యాపకులు వేణు చిన్న గోపాల్ రమేష్ పకీరయ్య గంగాధర్ విజయలక్ష్మి మంగమ్మ బుచ్చయ్య మోసి చిన్నయ్య నరసింహులు పాల్గొని విద్యార్థులను అభినందించారు

# టి.జి.ఆర్.జే.సి. సెట్ ప్రవేశ పరీక్ష హాల్ టికెట్ ల విడుదల

తెలంగాణ గురుకుల కళాశాలల జిల్లా కో ఆర్డినేటర్ బి. రమ

**సి కె న్యూస్ ప్రతినిధి:** మే10న నిర్వహించు టి.జి.ఆర్.జే.సి. సెట్ ప్రవేశ పరీక్షకు సంబంధించిన హాల్ టికెట్ లను %ఫ్త్రజూం:7/స్త్రతీయంఎ.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ% వెబ్సైట్ నుండి డౌన్లోడ్ చేసుకోవాలని తెలంగాణ గురుకుల కళాశాలల జిల్లా కో ఆర్డినేటర్ బి. రమ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర గురుకుల రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలల్లో 2025-26 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఇంగ్లీష్ మీడియం ఎంపీసీ, బైపీసీ, ఎంఈసి గ్రూపులలో చేరుటకు మే 10న ప్రవేశ పరీక్ష టిజిఆర్.జే.సి. సెట్ జరుగుతుందని, ఈ ప్రవేశ పరీక్ష హాల్ టికెట్ లను వెబ్సైట్ నుండి అభ్యర్థులు డౌన్లోడ్ చేసుకోవాలని, ఇతర వివరాలకు ఫోన్ నెంబర్ 8008118813 నందు సంప్రదించాలని జిల్లా కో ఆర్డినేటర్ రమ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి: మంత్రులు

## జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి తనిఖీ చేసిన డిప్యూటీ సి.ఎం., వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా

**సి కె న్యూస్ ప్రతినిధి:** ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు.

గురువారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రివర్యులు సి. దామోదర రాజనర్సింహా, వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు, హెల్త్ ప్రిన్సిపల్ సెక్రెటరీ క్రిస్టినా, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని తనిఖీ చేశారు.

జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రిసెప్షన్, హెల్ప్ డెస్క్, ఓల్డేజ్ క్లినిక్, ఐసియూ వార్డు, ఫార్మా విభాగం, ఫిమేల్ వార్డు, ల్యాబ్ లను డిప్యూటీ సీఎం, మంత్రుల బృందం పరిశీలించారు.

ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న మందుల విషయమై ఏర్పాటు చేసిన బోర్డును పరిశీలించారు. రోగులకు అవసరమైన మందుల స్టాక్ అందుబాటులో ఉన్నాయా, ఎమర్జెన్సీ మందుల స్టాక్ వివరాలను తెలుసు కున్నారు. రోగులతో మాట్లాడుతూ ఆసుపత్రిలో వైద్య సేవలు ఏ విధంగా ఉన్నాయి, పూర్తి స్థాయిలో మందులు ఇస్తున్నారా, ప్రైవేట్ కు ఏమైనా రాస్తున్నారా వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు.

ఆసుపత్రిలో ప్రతిరోజు ఔట్ పేషెంట్ సంఖ్య ఎంత ఉంటుంది, ఏ రకమైన వ్యాధిగ్రస్తులు అధికంగా వస్తున్నారు వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో అందిస్తున్న ఆహార నాణ్యతను మంత్రులు పరిశీలించారు.



ల్యాబ్ లలో ఎన్ని పరీక్షలు జరుగుతున్నాయి, ఫలితాలు ఇవ్వడానికి ఎంత సమయం పడుతుంది ఆరా తీశారు.

వైద్య ఆరోగ్య శాఖలో పనిచేయుచున్న అవుట్ సోర్సింగ్ సిబ్బంది తమ వేతనాలు రెగ్యులర్ గా అందేలా చర్యలు చేపట్టాలని, సేవలను క్రమబద్ధీకరణ చేయాలని కోరుతూ, వైద్య ఆరోగ్య శాఖామాత్యులకు వినతిపత్రం అందజేశారు.

ఈ తనిఖీల్లో అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, వైద్య శాఖ సంచాలకులు డా. నరేంద్ర కుమార్, టిజి ఎంఐడిసి ఎండి ఫణి%శీ%దర్ రెడ్డి, ఇఇ ఉమామహేశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. బి. కళావతి బాయి, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్, వైద్యాధికారులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రి అభివృద్ధి పనుల ప్రతిపాదనలు సమర్పించాలి.....




- డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు
- ప్రభుత్వ ఆసుపత్రులకు బ్రాండింగ్ కల్పించాలి
- వైద్య శాఖపై సమీక్ష నిర్వహించిన డిప్యూటీ సి.ఎం., వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా

**సి కె న్యూస్ ప్రతినిధి:** ఆసుపత్రి అభివృద్ధి పనుల ప్రతిపాదనలు సమర్పించాలని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు.

గురువారం డిప్యూటీ సీఎం, జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వైద్య, ఆరోగ్య శాఖ పని తీరుపై రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు సి. దామోదర రాజనర్సింహా, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, హెల్త్ ప్రిన్సిపల్ సెక్రెటరీ క్రిస్టినా, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, సత్తుపల్లి, వైరా ఎమ్మెల్యేలు మట్టా రాగమయి, రాందాస్ నాయక్ లతో కలిసి సమీక్ష నిర్వహించారు.

ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ వైద్య శాఖ పని తీరును జిల్లా కలెక్టర్, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఆసుపత్రికి అవసరమైన ప్రతిపాదనలు, వైద్య కళాశాలలో విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు చేయాల్సిన ఏర్పాట్ల ప్రతిపాదనలను పూర్తిస్థాయిలో తయారు చేసి సమర్పించాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు.

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు సి. దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో జనాభా ఆధారంగా అవసరమైన నూతన పి.హెచ్.సి, సబ్ సెంటర్లు, బస్తీ దవాఖానాలు, ఆసుపత్రి భవనాలు, కూలిపోయే స్థితిలో ఉన్న పి.హెచ్.సి, సబ్ సెంటర్ల ప్రతిపాదనలు అందించాలని అన్నారు.

అప్ గ్రేడ్ చేసిన ఆసుపత్రులలో అవసరమైన వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని మంత్రి తెలిపారు. అప్ గ్రేడ్ చేసిన ఆసుపత్రులకు అవసరమైన సిబ్బంది మంజూరు ప్రతిపాదనలు అందించాలని అన్నారు. షెడ్యూల్ ట్రైబ్ ఏరియాలో 2 అంబులెన్స్ సౌకర్యాలు ఉండేలా చూడాలని అన్నారు.

సబ్ సెంటర్ నుంచి పి.హెచ్.సి. కు ఎంత సమయంలో చేరుకుంటున్నామో పరిశీలించి నివేదిక అందిస్తే, దాని ప్రకారం అంబులెన్స్ లను మంజూరు చేస్తామని అన్నారు. మొబైల్ ఎన్.సి.డి. సెంటర్ లను మంజూరు చేస్తామని అన్నారు. సీజనల్ వ్యాధుల నివారణకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని అన్నారు.

ఖమ్మం వైద్య కళాశాలలో ఉన్న 100 సీట్లను 150 వరకు పెంచుకునేందుకు అనుబంధంగా ఉన్న ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని 600 పడకలకు విస్తరణ దిశగా చర్యలు తీసుకోవాలని, జనరల్ ఆసుపత్రి వద్ద అందుబాటులో ఉన్న స్థలం, ఆసుపత్రి ఓ.పి., ఐ.పి. వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ప్రభుత్వ ఆసుపత్రులకు బ్రాండింగ్ కల్పించాలని అన్నారు. ఆసుపత్రిలో హెల్ప్ డెస్క్, రిసెప్షన్, ఆర్వో ప్లాంట్ ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. జనరల్ ఆసుపత్రికి అవసరమైన వైద్య పరికరాలు తప్పనిసరిగా ఉండాలని, ఉమ్మడి జిల్లాల ఆసుపత్రులకు తప్పనిసరిగా ఎం.ఆర్.ఐ. ఉండాలని అన్నారు.

ఆర్గన్ రిట్రీవల్ సెంటర్ ఖమ్మంలో ఏర్పాటు చేస్తామని అన్నారు. వాస్కులర్ సెంటర్ కు కావలసిన అదనపు సౌకర్యాలు మంజూరు జరుగుతుందని అన్నారు. డయాలసిస్ సౌకర్యాన్ని మరింత విస్తరించాలని అన్నారు. వైద్య కళాశాలలో బాయ్స్ హాస్టల్, అంతర్గత రోడ్డు, కాంపౌండ్ వాల్, స్టాఫ్ క్వార్టర్ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాలని అన్నారు.

వైద్య కళాశాల విద్యార్థిని, విద్యార్థులతో మంత్రి చర్చించి వారి సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. గర్ల్స్ హాస్టల్ కు అవసరమైతే అదనపు భవనం తీసుకోవాలని అన్నారు. విద్యార్థులకు అవసరమైన టీచింగ్ స్టాఫ్ పూర్తి స్థాయిలో ఉండేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లాకు వచ్చే వైద్య పరికరాల నిర్వహణ పకడ్బందిగా ఉండాలని అన్నారు. వైద్య కళాశాలకు అత్యవసరంగా కావలసిన బస్సులను వెంటనే మంజూరు చేస్తామని అన్నారు.

మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి చేసిన సమీక్ష అనుగుణంగా నివేదికలు పంపాలని అన్నారు. వైద్య శాఖ మరింత సమర్థవంతంగా పని చేయాలని, పేద ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అన్నారు.

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వద్ద అదనపు ఫ్లోర్ నిర్మాణానికి 12 కోట్లు, టాయిలెట్ బ్లాక్ నిర్మాణానికి కోటి రూపాయల అంచనాలతో ప్రతిపాదనలు సమర్పించామని అన్నారు. వైద్య కళాశాల వద్ద బాయ్స్ హాస్టల్, కాంపౌండ్ వాల్, అంతర్గత రోడ్లు, 2 బస్సులు, రెండు 108 సర్వీసులు, 4 పి.హెచ్.సి. ల వద్ద 102 సర్వీస్ ల అవసరం ఉందని కలెక్టర్ తెలిపారు.

12 సబ్ సెంటర్ భవనాల పున:నిర్మాణానికి అవసరమైన నిధులు కేటాయించాలని కోరారు. ఖమ్మం జిల్లాలో అత్యవసరంగా ఎం.పి.హెచ్.ఏ. (ఎం)లు, రేడియాలజిస్ట్ , ఫార్మాసిస్టు, గైనకాలజిస్ట్ అవసరం ఉందని అన్నారు. ఖమ్మం జిల్లాలో నూతన బస్తీ దవాఖానా అవసరం ఉందని అన్నారు.

ఖమ్మం జిల్లాలో గతంతో పోలిస్తే ప్రభుత్వ ఆసుపత్రులలో ఆరోగ్య శ్రీ ద్వారా చేసే వైద్య చికిత్సలు 3 రెట్లు పెరిగాయని, పాలేరు, సత్తుపల్లికి మంజూరు చేసిన నర్సింగ్ కళాశాలలో స్టాఫ్ కోసం సవరించిన జిఓ విడుదల చేయాలని కోరారు. పాలేరు నర్సింగ్ కళాశాల భవనం 85 శాతం పూర్తయిందని అన్నారు.

నర్సింగ్ కళాశాల విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఆసుపత్రిలో హెల్ప్ డెస్క్, బయోమెట్రిక్ అటెండెన్స్, బెడ్ దగ్గర వైద్యులు సరైన సమయం ఉండేలా చూస్తున్నామని అన్నారు. సీనియర్ సిటిజన్ కోసం ప్రత్యేకంగా సేవలు అందిస్తున్నామని అన్నారు. బ్రెస్ట్ మిల్క్ సెంటర్ సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.

ఈ సమావేశంలో సీపీ సునీల్ దత్, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి, డిఎఫ్ఓ సిద్ధార్థ విక్రమ్ సింగ్, జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, రెవెన్యూ డివిజన్ అధికారులు నర్సింహారావు, రాజేందర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. బి. కళావతి బాయి, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. రాజేశ్వర రావు, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, వైద్యాధికారులు, వైద్య కళాశాల విద్యార్థిని, విద్యార్థులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మే 10న టి.జి.ఆర్.జే.సి. సెట్ పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 బి.ఎన్.ఎస్.ఎస్. యాక్ట్ అమలు

ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్




**సి కె న్యూస్ ప్రతినిధి:** మే10న టి.జి.ఆర్.జే.సి. సెట్ నిర్వహించనున్న పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బి.ఎన్.ఎస్.ఎస్. యాక్ట్ అమలులో ఉంటుందని ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

జిల్లాలోని (27) పరీక్షా కేంద్రాల సమీపంలో సెక్షన్ 163 బి.ఎన్.ఎస్.ఎస్. యాక్ట్ అమలులో ఉంటుందని, 200 మీటర్ల రేడియస్ లో గల ఇంటర్నెట్ సెంటర్లు, జిరాక్స్ సెంటర్లు, స్టేషనరీ షాప్ లు మూసి వేయాలని తెలిపారు.

మే10న ఉదయం 8.00 గంటల నుంచి మధ్యాహ్నం 2-30 గంటల వరకు పరీక్షా కేంద్రాల సమీపంలో ఈ సెక్షన్ అమలులో ఉంటుందని, ఐదుగురి కంటే ఎక్కువ మంది గుమిగూడటానికి వీలు లేదని, ఎవరైనా ఈ ఆదేశాలను అతిక్రమిస్తే సెక్షన్ 163 బి.ఎన్.ఎస్.ఎస్. యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ కమీషనర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ధాన్యం కొనుగోలును వేగవంతం చేయండి RDO జయచంద్రరెడ్డి



**మే 07 ( సీ కే న్యూస్) చేగుంట**

ధాన్యం కొనుగోలు నెమ్మదిగా జరుగుతున్న నేపథ్యంలో తూప్రాన్ %=ఱూ% జయచంద్రరెడ్డి, ఎమ్మార్వో శ్రీకాంత్, తహసీల్దార్ కార్యాలయం చేగుంట నందు %ూూవీ, జజ, ూూజూ% ల %జజుూం% , ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం కొనుగోళ్లు వేగంగా జరగాలని, ఎప్పటికీకప్పుడు కొనుగోలు వివరాలు టిఎబి,లో నమోదు చేసి, రైతుల ఖాతాల్లో డబ్బులు త్వరగా జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగింది. ఈ నెల 15 తేదీ కల్లా ప్రతి గ్రామంలో పిపిసి లో సిద్ధంగా ఉన్న ధాన్యంను పూర్తిగా కొనుగోలు చేసి, పిపిసి లు త్వరగా క్లోజ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆకాల వర్షాల వల్ల ధాన్యం తడిసినట్లయితే ,రైతులు దిగులు చెందవలసిన అవసరం లేదని, అట్టి ధాన్యం ను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. లారీల కొరత కొంత ఉంది కావున రైతులు తమ ట్రాక్టర్ ద్వారా ధాన్యం రవాణాను ముందుకు వస్తే అద్దె డబ్బులు చెల్లిస్థామని తెలిపారు. పిఏ సిఎస్, సీఏఓ ల పనివిధానం పట్ల అసంతృప్తి వ్యక్త పరిచారు, పద్ధతి మార్చుకోవాలని హెచ్చరించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జీలు చిత్త శుద్ధి తో పనిచేసినట్లయితే సత్ఫలితాలు వొస్తాయని తెలిపారు. ఈ సమావేశంలో తహసీల్దార్ శ్రీకాంత్, డిప్యూటీ తహసీల్దార్ స్వప్న, ఏపీఏం లక్ష్మీ నరసమ్మ, మండల గిర్ధవరులు, పిపిసీ ల ఇంచార్జీలు, పిఏసిఎస్ ల, సీఈఓ లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

# సైన్యం చూపిన ధైర్యం దేశానికి గర్వకారణం

- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్
- ఆపరేషన్ సింధూర్ కు మద్దతుగా సంఘీభావ ర్యాలీ




**సి కె న్యూస్ ప్రతినిధి:**ఆపరేషన్ సింధూర్ పేరుతో ఉగ్రస్థావరాలపై దాడి చేసి భారత సైన్యం చూపిన ధైర్యం దేశానికే గర్వకారణం అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ అన్నారు. టీపీసీ ఆదేశానుసారం గురువారం నగరంలో భారత్ ఆర్మీకి మద్దతుగా సంజీవరెడ్డి భవనం నుండి అమరవీరుల స్థూపం వరకు శాంతియుత సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు,అనుబంధ సంఘాల అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు,కార్పొరేటర్లు, ప్రస్తుత,మాజి ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు అభిమానులతో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ..పహల్గామ్ దాడికి ప్రతీకారంగా భారత సైన్యం పాకిస్థాన్ లో దాగిన ఉగ్రమూకలపై రుద్రతాండవమాడి, సింధూర్ ఆపరేషన్ విజయవంతంగా ముగించి సుమారు 80 మంది ఉగ్రవాదులను హతమార్చిందని అన్నారు.పాక్ లోని ఉగ్రవాద సంస్థలపై భారత సైన్యం నిర్వహించిన నిర్దేశిత దాడులు యావత్తు దేశ ప్రజలు గర్వపడేలా చేశాయని అన్నారు. ఇలాంటి సమయంలో ప్రతి భారతీయ పౌరుడు భారత సైన్యానికి అండగా నిలబడాలని ఆయన అన్నారు. ఆపరేషన్ సింధూర్ పాల్గొన్న ప్రతి సైనికుడికి అభినందనలు తెలియజేశారు.జై హింద్ జై భరత్ అంటూ నినాదాలు తీశారు.

ఈ కార్యక్రమంలో వీరితో పాటు నగర కాంగ్రెస్ కమిటి కార్యనిర్వహక అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార ముక్తార్, ఏ ఐ సీ సీ సేవాదళ్ కో ఆర్డినేటర్ చోటా బాబా,నల్లమల వేంకటేశ్వర్లు, సాధు రమేష్ రెడ్డి,టి పి సి సి సభ్యులు పుచ్చకాయల వీరభద్రం,జిల్లా అనుబంధ సంఘ అద్యక్షులు దొబ్బల సౌజన్య, వేజెండ్ల సాయి కుమార్, సయ్యద్ గౌస్, మొక్కా శేఖర్ గౌడ్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వర్లు, కన్నం వైష్ణవిప్రసన్నకృష్ణ, కమర్తపు మురళీ, రావూరి సైదుబాబు, గజ్జల లక్ష్మీ వెంకన్న,కొప్పేర సరిత ఉపేందర్,పల్లెబోయిన భారతీచంద్రం, రాష్ట్ర ఓబీసీ సెల్ నాయకులు హారికానాయుడు, జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ, బమ్మిడి శ్రీనివాస్ యాదవ్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముడుముంతల గంగరాజు యాదవ్, కమతం రామకృష్ణ,వాసిం, మార్కెట్ ఐ ఎన్ టి యు సి అద్యక్షులు ఫజల్,నగర కాంగ్రెస్ నాయకులు సంపటం నరసింహరావు,మహమూద్, గడ్డం వెంకటయ్య, బీరెడ్డి రమేష్,బొమ్మ ఉదయ్, యూసఫ్,చల్లా ప్రతిభారెడ్డి, కొత్తపల్లి పుష్ప ,ఊరుకొండ చంద్రిక, సుగుణ,బిక్కసాని స్వరూప, బలుసు లక్ష్మీ, రమాదేవి భూక్యా సురేష్ నాయక్, పర్వత శ్రీనివాస్, యాసబోయిన శ్రీశైలం,నూకారపు వేంకటేశ్వరరావు, గడ్డికొప్పుల ఆనందరావు, నాగటి చంద్రం, భాస్కర్, ఆదర్శ నాయుడు, బెజ్జం గంగాధర్, క్రాంతి, కిరణ్, ఆర్ కె, ఇబ్రహీం తదితర నాయకులు పాల్గొన్నారు.

# తరుగు లేకుండా ధాన్యం కొనుగోలు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

- నెలల తరబడి జాప్యం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు




**సి కె న్యూస్ ప్రతినిధి:** ఖమ్మం జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు అకాల వర్షాలు, అధికారులు నిర్లిప్తత మూలంగా తీవ్ర అగచాట్లు పడుతున్నారని, తరుగు లేకుండా ధాన్యం కొనుగోలు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఖమ్మం సుందరయ్య భవన్‌లో కళ్యాణం వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సమావేశంలో సుదర్శన్‌రావు మాట్లాడుతూ ఎంతో వ్యయ ప్రయాసలకోర్చి అన్నదాతలు పండిరచిన పంటను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయకుండా తీవ్ర జాప్యం చేస్తుందని విమర్శించారు. రైతులు ఎప్పుడెప్పుడు తమ ధాన్యాన్ని కొనుగోలు చేస్తారో అని వేయి కళ్ళతో ఎదురుచూస్తున్నారని, మరోవైపు అకాల వర్షాల పడుతుండటంతో ధాన్యాన్ని కాపాడుకోలేక అరిగోస పడుతున్నారు. ఇదే అదనుగా ధాన్యాన్ని తక్కువ రేటుకు కొంటూ రైతులను దళారులు దగా చేస్తున్నారని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో తగినన్ని గన్నీ బ్యాగులు లేక సమయానికి లారీలు రాక కాంటాలు జరగకపోవడంతో అన్నదాతలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ధాన్యం కొనుగోలు మిల్లర్ల దయాదాక్షిణ్యాలపై ఆధారపడి జరుగుతోందని, మిల్లర్లు, ప్రభుత్వం మధ్య ఉన్న సమస్యలలో ధాన్యం రైతులను బలి చేస్తున్నారని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఆరబోసిన ధాన్యం కాంటాలు వేయడం కోసం గన్ని సంచులు సరఫరా చేయకపోవడం, కాంటాలు వేసిన ధాన్యం బస్తాలు తరలింపు చేయకపోవడంతో వర్షాలకి తడిసి రైతులు తీవ్ర అగచాట్లు పడుతున్నారని, గాలి దుమారం, వడగండ్ల వానతో మధ్యాహ్నం ధాన్యం ఆరబోయడం, సాయంత్రం పోగు వేయడం జరుగుతుందని, వాతావరణ మార్పులు గమనంలోకి తీసుకుని ధాన్యం కొనుగోలు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాచర్ల భారతి, బొంతు రాంబాబు, వై. విక్రమ్, భూక్యా వీరభద్రం, మాదినేని రమేష్, ఎర్రా శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

# మానవ వనరుల అభివృద్ధికి పకడ్బందీ చర్యలు.....

- డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు
- వైద్యంపై సంవత్సరానికి 11 వేల 482 కోట్లు ఖర్చు
- 11 వేల 600 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం
- 90 ట్రామా సెంటర్లు 450 కోట్ల రూపాయలతో ఏర్పాటు
- రఘునాథపాలెం మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సి.ఎం., మంత్రులు దామోదర రాజనర్సింహ, తుమ్మల, పొంగులేటి.



**సి కె న్యూస్ ప్రతినిధి:**మానవ వనరుల అభివృద్ధికి పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు.

గురువారం డిప్యూటీ సీఎం ఖమ్మం అర్బన్ రఘునాథపాలెం మండలంలో 130 కోట్ల ఖర్చుతో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాల భవన సముదాయ నిర్మాణ పనులకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు సి. దామోదర రాజనర్సింహ, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, హెల్త్ ప్రిన్సిపల్ సెక్రెటరీ క్రిస్టినా, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, సత్తుపల్లి, వైరా ఎమ్మెల్యేలు మట్టా రాగమయి, రాందాస్ నాయక్ లతో కలిసి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ వైద్య కళాశాలకు శంకుస్థాపన జరగడం చాలా శుభ పరిణామమని, దీంతో మెడికల్ కాలేజ్ కు అనుసంధానంగా సూపర్ స్పెషాలిటీ వైద్యం ప్రజలకు ఉచితంగా అందుబాటులోకి వస్తుందని అన్నారు. వైద్య కళాశాల నిర్మాణానికి అవసరమైన భూమి, నిధుల సేకరణలో జిల్లా మంత్రులు కీలక పాత్ర పోషించారని డిప్యూటీ సీఎం తెలిపారు.

వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఆధ్వర్యంలో నూతనంగా 8 కొత్త వైద్య కళాశాలలు మంజూరు చేసుకొని అవసరమైన భవనాలను నిర్మిస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వ హయం కంటే అధికంగా ప్రజా ప్రభుత్వం విద్యా, వైద్య రంగాలకు నిధులు ఖర్చు చేస్తుందని అన్నారు. గత ప్రభుత్వం 2014 నుండి 2024 వరకు సంవత్సరానికి సరాసరి వైద్యంపై 5 వేల 959 కోట్లు ఖర్చు చేస్తే, 2024- 25 ఒక్క సంవత్సరం లోనే ప్రజా ప్రభుత్వం 11 వేల 482 కోట్లకు పైగా ఖర్చు చేసినట్లు తెలిపారు.

రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి 5 లక్షల రూపాయల నుంచి తమ ప్రభుత్వం పది లక్షలకు పెంచిందని, దీంతో 90 లక్షల కుటుంబాలకు లబ్ధి కలిగిందని అన్నారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లాకు వైద్య కళాశాల ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు.

ప్రజా ప్రభుత్వం వైద్యంతో పాటు విద్యకు ప్రాధాన్యత కల్పించిందని, డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్స్ చార్జిలు 200 శాతం పెంచడం జరిగిందని అన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో 58 యంగ్ ఇండియా సమీకృత గురుకులాలను మొదటి దఫా మంజూరు చేసి 11 వేల 600 కోట్లతో నిర్మాణ పనులు చేపట్టామని అన్నారు.

22 వేల 500 కోట్లతో రాష్ట్ర వ్యాప్తంగా 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తున్నామని అన్నారు. రైతులకు రుణమాఫీ క్రింద 22 వేల కోట్ల రూపాయలు అందించామని, రైతు భరోసా క్రింద ఎకరానికి అందించే సహాయం 12 వేలకు పెంచామని, 12 వేల 500 కోట్లతో వ్యవసాయదారుల 29 లక్షల పంపు సెట్లకు ఉచిత విద్యుత్తు అందిస్తున్నామని, మహిళలకు ఆర్టిసి బస్సులో ఉచిత ప్రయాణం, 500 రూపాయల గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ పథకాలు పూర్తి చేస్తున్నామని అన్నారు.

సంక్షేమంతో పాటు ఖమ్మం జిల్లా ప్రజలకు సాగునీరు అందించేందుకు సీతారామ ఎత్తిపోతల పథకం పూర్తి చేస్తున్నామని, 100 కోట్లు ఖర్చు చేసి రాజీవ్ లింక్ కెనాల్ నిర్మించి నాగార్జున సాగర్ ఆయకట్టు స్థిరీకరణ చేశామని అన్నారు. ప్రజా ప్రభుత్వం 57 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందని, మరో 30 వేల ఉద్యోగాల భర్తీకి కసరత్తు జరుగుతుందని, 9 వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం పథకం క్రింద స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని అన్నారు.

గిరిజన కుటుంబాలకు 12 వేల 500 కోట్లతో ఇందిరా గిరిజన వికాసం పథకం క్రింద ఆర్వోఎఫ్ఆర్ పట్టాలకు సోలార్ పంప్ సెట్లు, డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింకర్లను అందిస్తున్నామని అన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తూ, దుబారా ఖర్చులు చేయకుండా ఉద్యోగులకు ఒకటవ తేదీన జీతాలు ఇస్తున్నామని, ఉద్యోగస్తుల అవసరాలను కూడా ప్రభుత్వం భవిష్యత్తులో తీరుస్తుందని డీప్యూటి సీఎం తెలిపారు.

రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రివర్యులు సి. దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ, వైద్య రంగంలో ప్రాథమిక వైద్యం చాలా అవసరమని, ఎక్కడైనా అవసరం ఉంటే మంజూరు చేస్తున్నామని, ఖమ్మం జిల్లాలో కూడా 6 పి.హెచ్.సి. లను మంజూరు చేస్తామని అన్నారు. వరంగల్, ఖమ్మం, కరీంనగర్ వైద్యపరంగా ప్రజలు హైదరాబాద్ పై ఆధార పడకుండా ఇక్కడనే సూపర్ స్పెషాలిటీ సదుపాయాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో ప్రపంచ బ్యాంకు మంజూరు చేసిన 4 వేల 100 కోట్ల నిధుల నుంచి రీజనల్ క్యాన్సర్ సెంటర్ 37 కోట్లతో వరంగల్ కు, ఆర్గన్ రిట్రీవల్ సెంటర్ ఖమ్మం జిల్లాలకు మంజూరు చేయబోతున్నామని అన్నారు.

ఎన్.సి.డి. రోగుల సంఖ్య రోజు, రోజుకు పెరుగుతోందని, దీనిని అరికట్టేందుకు ప్రతి జిల్లాకు మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ యూనిట్ అందిస్తున్నామని అన్నారు. ప్రభుత్వం ఖమ్మం ప్రాంతంలో వ్యాస్కులర్ యాక్సిస్ సెంటర్ ఏర్పాటు నిర్ణయం తీసుకుందని అన్నారు. ఎమర్జెన్సీ రెస్పాన్స్ టైం ను 18 నుంచి 14 నిమిషాలకు తగ్గించేందుకు నూతనంగా 213 అంబులెన్స్ ప్రారంభించామని, దీనిని 11 నిమిషాల తగ్గించే ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

ప్రత్యేకంగా ఆదివాసి మండలాల్లో 2 అంబులెన్స్ ఏర్పాటు దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఖమ్మంలో నర్సింగ్ కళాశాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. మిడ్ వైఫరీ కోర్సులు అందించేందుకు కృషి చేస్తామని, వీటి ద్వారా సి సెక్షన్ డెలీవరి తగ్గుతాయని అన్నారు.

పేదల వైద్యం, విద్య పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని అన్నారు. జీవితంలో సడన్ గా వచ్చే వైద్య ఖర్చుల నుంచి సామాన్యులకు విముక్తి కలిగించేందుకు వైద్య కళాశాలలకు అనుబంధంగా ఉన్న జనరల్ ఆసుపత్రులను బలోపేతం చేస్తున్నామని, అవసరమైన మేర మానవ వనరులు, పరికరాలు అందుబాటులో ఉంచామని అన్నారు.

రాష్ట్రంలో జాతీయ, స్టేట్ రహదారులపై సుమారు 90 ట్రామా సెంటర్ లను ఏర్పాటు చేస్తున్నామని, బ్లాక్ స్పాట్ లో వద్ద ప్రతి 35 కిలోమీటర్లకు ఒక ట్రామా సెంటర్ ఏర్పాటు చేసి అవసరమైన అన్ని ఏర్పాట్లు కల్పిస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత వైద్య శాఖలో సుమారు 8 వేల పోస్టులను భర్తీ చేశామని అన్నారు.

మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్, శాసన సభ వంటి అనేక కారణాల వల్ల వైద్య కళాశాల శంకుస్థాపన ఆలస్యమైందని, నేడు వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి చేతుల మీదుగా జరగడం సంతోషకరమని అన్నారు. మానవ వనరుల అభివృద్ధి రంగాలైన విద్యా, వైద్యానికి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యత కల్పిస్తుందని అన్నారు.

ప్రపంచంతో పోటీ పడేలా మన యువతను తయారు చేసుకోవాల్సిన అవసరం ఉందని, ఎన్ని కోట్లు ఖర్చు జరిగిన మానవ వనరుల అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న రాష్ట్రంలో మెడికల్ కళాశాలలు, అనుబంధంగా నర్సింగ్ కళాశాలలు ఏర్పాటు అవుతున్నాయని, ఖమ్మం జిల్లాలో కూడా నర్సింగ్ కళాశాల మంజూరు చేయాలని మంత్రి తుమ్మల కోరారు.

ఖమ్మం జిల్లా ఆసుపత్రి మరింత విస్తరించాలని, అవసరమైన వైద్య పరికరాలు సమకూర్చాలని అన్నారు. అమరావతి నాగపూర్ గ్రీన్ ఫీల్డ్ హైవే పక్కన వైద్య కళాశాల వస్తుందని, సంవత్సర కాలంలో దీని నిర్మాణ పనులు పూర్తిచేసి తరగతులు ఇక్కడినుంచి ప్రారంభిస్తామని తెలిపారు.

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం నగరానికి మణిహారంగా ఉండే రింగ్ రోడ్డు పక్కన వైద్య కళాశాల ఏర్పాటు చేస్తున్నామని, చిన్న, చిన్న ఇబ్బందులు ఉన్నా స్థల సేకరణ చేసి వైద్య కళాశాల నిర్మాణం చేపట్టామని అన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ వైద్యం, విద్య రంగంలో ఎక్కడా ఇబ్బంది రాకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

గత ప్రభుత్వం పెట్టిన 1000 కోట్ల పెండింగ్ బకాయిలను చెల్లిస్తూ వైద్య శాఖలో నూతన ఆసుపత్రులు, వైద్య కళాశాలలు, నర్సింగ్ కళాశాలలు వంటి ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నామని మంత్రి తెలిపారు.

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ పేద రైతులకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో ఇక్కడ సేకరించిన భూములకు ప్రత్యామ్నాయంగా మరో చోట భూ కేటాయింపులు చేశామని అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, వైద్య ఆరోగ్య శాఖ సంచాలకులు డా. నరేంద్ర కుమార్, టిజి ఎంఐడిసి ఎండి ఫణి%శీ%దర్ రెడ్డి, ఖమ్మం నగర మేయర్ నీరజ, డిసిసిబి చైర్మన్ వెంకటేశ్వర రావు, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, జెడ్పి సిఇఓ దీక్షా రైనా, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. రాజేశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. బి. కళావతి బాయి, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యులే ఫ్రంట్ లైన్ వారియర్స్...

- ఏ మహమ్మారి వచ్చిన ముందుగా ఎదుర్కొనేది గ్రామీణ వైద్యులే..
- కోవిడ్ వైరస్ వ్యాప్తి నిర్మూలనలో గ్రామీణ వైద్యుల పాత్ర కీలకం..
- గ్రామీణ మైనారిటీ వైద్యుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిస్కరి%శీ%పచేస్తా.: ఆర్.పి.వి. సంస్థ ఫౌండర్. సయ్యద్ సాదిక్ అలి..
- 22న ఖమ్మం టీటీడీసి లో జరిగే జిల్లా సభ సక్సెస్ కు కృషి చేయండి.
- ఆర్ఎంపి వైద్యులకు ప్రభుత్వమే శిక్షణ ఇచ్చి గుర్తింపు ఇవ్వాలి...
- రాజ్యాంగ పరిరక్షణ వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలి..



**సి కె న్యూస్ ప్రతినిధి:**ఐక్యతకు నిదర్శనమే మైనార్టీ గ్రామీణ వైద్యులు అని, వారి సమస్యల పరిష్కార%శీ%లో తమ రాజ్యాంగ పరిరక్షణ వేదిక సంస్థ ముందుంటుందని రాజ్యాంగ పరిరక్షణ వేదిక సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ అన్నారు..

గ్రామీణ వైద్యులు ప్రతి గ్రామంలో ప్రజల ఆరోగ్యాలను తొలి దశలోనే కాపాడడంలోనూ, ప్రాథమిక చికిత్స అందించడంలోనూ ఫ్రంట్ లైన్ వారియర్స్ గా నిలుస్తున్నారని అందుకే వారు మానవ రూపంలో వున్న భగవత్ స్వరూపులని ఆయన ఉద్ఘాటించారు.

గురువారం ఖమ్మం జిల్లా కేంద్రంలో గ్రామీణ మైనార్టీ వైద్యుల సంఘం సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు...కోవిడ్ మహమ్మారి విజృంభించిన దశలో తమ ప్రాణాలకు తెగించి.. కోవిడ్ వైరస్ బారిన పడిన బాధితులకు జాగ్రత్తలు.. సూచనలిస్తూ.. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారికి సమాచారాన్ని చేరవేస్తూ... వైరస్ వ్యాప్తి నిర్మూలనలో దగ్రామీణ వైద్యులు ఆనాడు ఫ్రంట్ లైన్ వారియర్స్ గా నిలిచారని ఆయన అన్నారు.. గ్రామాలలో గ్రామీణ వైద్యులు రోగులకు చికిత్స అందించి ఉండకపోతే అనేక ప్రమాదాలు సంభవించేవని, ప్రతి పేషెంట్ కు ప్రథమ చికిత్స అందించడంలో గ్రామీణ వైద్యుల పాత్ర కీలకంగా ఉందన్నారు.. గ్రామీణ వైద్యులు అందరు సమిష్టి ఆలోచనలతో ముందుకు వెళ్లినప్పుడే సంఘం బలోపేతం అవుతుందని ఆయన అభివర్ణించారు.. రేవంత్ రెడ్డి సర్కార్ ఎన్నికలకు ముందు గ్రామీణ వైద్యులకు ఇచ్చిన హామీను నెరవేర్చాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు..గ్రామీణ వైద్యులు తమ వ్యక్తి గత స్వప్రయోజనాల కోసం ప్రభుత్వం నుంచి ఏమీ ఆశించడం లేదని, తమకు సముచిత ప్రాధాన్యత, ఆత్మ గౌరవాన్ని పెంపొందింపచేసే గుర్తింపును కోరుకుంటున్నారని ఆ గుర్తింపు రేవంత్ రెడ్డి సర్కార్ ఇచ్చి తీరాలని అందుకు అనుగుణంగా తమ సంస్థ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి తన కృషి చేస్తానని గ్రామీణ వైద్యులకు హామీ ఇచ్చారు.

అనంతరం గ్రామీణ మైనారిటీ వైద్యుల సంఘం నేతలు రాజ్యాంగ పరిరక్షణ వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ, సురక్ష హాస్పిటల్ అధినేత డాక్టర్ బాల భాస్కర్ రెడ్డి లను వారు శాలువాతో ఘనంగా సత్కరించారు.. ఈకార్యక్రమంలో సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు షేక్ హసన్ (నేరడ), జిల్లా అధ్యక్షులు షేక్ హసన్, జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ జానీ మియా, జిల్లా మాజీ అధ్యక్షుడు నజీరుద్దీన్,
జిల్లా కోశాధికారి. బాబుమియా, జిల్లా ఉపాధ్యక్షులు ఖాసిం,చాంద్ పాషా, జిల్లా జాయింట్ సెక్రటరీ ఆషా, తదితరులు పాల్గొన్నారు..

# ఉగ్రవాదం దేశానికి పెను ప్రమాదం



- పెరుగుతున్న ఆర్థిక అంతరాలు
- కమ్యూనిజానికి ప్రత్యామ్నాయం లేదు
- ఈర్లపుడి సభలో కూనంనేని

**సి కె న్యూస్ ప్రతినిధి:** ఉగ్రవాదం దేశానికి ప్రమాదమని అది ఏ రూపంలో ఉన్న ఉగ్రవాదాన్ని తుద ముట్టించాల్సిందేనని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. –ఉగ్రవాదంపై పోరుకు భారత కమ్యూనిస్టు పార్టీ అన్ని విధాలా సహకరిస్తుందని ఆయన స్పష్టం చేశారు. పాక్ ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడమే కాకుండా కవ్వింపు చర్యలకు పాల్పడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన తెలిపారు. భారత కమ్యూనిస్టు పార్టీ శత వసంత సంబురాల్లో భాగంగా గురువారం రఘునాథపాలెం మండల పరిధిలోని ఈర్లపుడిలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో బహిరంగ సభ నిర్వహించారు. సభకు ముందు గ్రామంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. అరుణ పతాకాన్ని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు –ఆవిష్కరించారు. మండల కార్యదర్శి శాఖమూరి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ దేశంలో ఆర్థిక అంతరాలు పెరిగిపోతున్నాయని సంపద కొందరి చేతుల్లో పోగుపడుతుందన్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత గడిచిన రెండు దశాబ్దాలలో సంపన్నుల సంఖ్య గణనీయంగా పెరగగా దారిద్ర్యరేఖకు –దిగువన జీవించే వారి సంఖ్య క్రమేపి పెరుగుతూ వచ్చిందన్నారు. కుటుంబ అవసరాలకు కనీసం ఖర్చు చేయలేని –ఆర్థిక ఇబ్బందులు ఉన్న కుటుంబాల సంఖ్య పెరగడం ఇబ్బందికరమన్నారు. మతం మాటున కర్మ సిద్ధాంతాన్ని తీసుకు వస్తున్నారని ఇది ప్రమాదకరమని సాంబశివరావు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలు కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని అదే పరిస్థితుల్లో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని సైతం పరిగణలోకి తీసుకుంటున్నారని ఆయన తెలిపారు. ప్రపంచంలో కమ్యూనిజానికి ప్రత్యామ్నాయం మరో సిద్ధాంతం లేదని –ఆయన తెలిపారు. వందేళ్ల సుదీర్ఘ పోరాటంలో అనేక విజయాలను సాధించడం జరిగిందని పేదల పక్షాన నిరంతరం నికరంగా పోరాడేది ఎర్ర జెండా మాత్రమేనన్నారు. స్వాతంత్ర్య సమరంలోనూ సాయుధ తెలంగాణ పోరాటంలోనూ భారత కమ్యూనిస్టు పార్టీ విరోచిత పాత్ర పోషించిందని నాటి పోరాట ఘట్టాలను నేటి తరాలకు తెలియజేసేందుకు శత వసంత సభలను నిర్వహిస్తున్నామన్నారు. కమ్యూనిస్టు పార్టీ లేకుంటే హక్కులు సాధించబడేవి కావని యువజన విద్యార్థి కార్మిక, కర్షక, మహిళా హక్కుల కోసం, సమస్యల పరిష్కారం కోసం ఎర్ర –జెండా నిరంతరం పోరాడుతుందన్నారు. సమాజాన్ని మార్చేది, మార్చగలిగేది ఎర్ర జెండా మాత్రమేనని కూనంనేని తెలిపారు. ఎన్నికలు కమ్యూనిస్టు పార్టీ నిర్మాణ క్రమంలో ఒక భాగం మాత్రమేనని ప్రజా సమస్యల పరిష్కారానికి
తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందన్నారు. ఈ సభలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా తదితరులు ప్రసంగించగా రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, ఎస్కె జానిమియా, జిల్లా కార్యవర్గ సభ్యులు –శింగు నర్సింహారావు, తాటి వెంకటేశ్వర్లు, అజ్మీర రామ్మూర్తి, పగడాల మల్లేష్, నాయకులు వరద నర్సింహారావు, –బాగం ప్రసాద్, వెంకయ్య, బానోత్ రవి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వీరమరణం చెందిన పోలీస్ కుటుంబాలను సందర్శించిన సీతక్క



**"ములుగు జిల్లా సి కె న్యూస్ ప్రతినిధి భార్గవ్"** ములుగు జిల్లా వాజేడు మండల శివారులో
మందుపాతర పేలిన ఘటనలో మరణించిన ముగ్గురు పోలీస్ అమరవీరులకి మంత్రి సీతక్క ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆపరేషన్ కగార్ విధి నిర్వహణలో వీర మరణం చెందిన పోలీస్ కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ.. వీర మరణం చెందిన మీ కుటుంబ సభ్యుల ప్రాణ త్యాగాన్ని తెలంగాణ ప్రభుత్వం ఎన్నటికీ మర్చిపోదని దుఃఖంలో ఉన్న హృదయాల్లో మంత్రి సీతక్క ధైర్యం నింపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నటికైనా అధికారంతో పని లేకుండా మీ కుటుంబానికి అండగా ఉంటామని ధైర్యం చెబుతూ కుటుంబ సభ్యులను ఓదార్చారు.. అనంతరం వరంగల్ జిల్లా కేంద్రంలో వారి మృతదేహాలను సందర్శించి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పిస్తూ విధి నిర్వహణలో వీరమరణం చెందిన వారి ఆత్మకి ఆ దేవుడు శాంతి చేకూర్చాలని దేవుని ప్రార్థించారు...

# 'ఉగ్రవాదం' పై కఠిన చర్యలు తీసుకోవాలి.



**సంగారెడ్డి జిల్లా, బ్యూరో చీఫ్, మే 08, న్యూస్ ఇండియా :** ఆపరేషన్ సింధూర్ ను ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర స్వాగతించారు. పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదుల సంస్థల స్టావారాలపై భారత సైన్యం 'ఆపరేషన్ సింధూర్' ద్వారా దాడులు చేసి ఉగ్ర వాద స్టావారలను నెల మట్టం చేయడాన్ని స్వాగతిస్తున్నాం అని, రాబోయే రోజుల్లో సైన్యం తీసుకునే చర్యలకు భారత పౌరుల సంపూర్ణ మద్దతు ఉంటుందని అన్నారు. ఇటీవల పహాల్గం లో అమాయక పర్యాటకులపై ఉగ్రవాదులు చేసిన దాడిని యావత్ దేశం ఖండించింది ఇలాంటి దాడులు భవిష్యత్తు లో జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. పాకిస్తాన్ ఉగవాదులను అడ్డం పెట్టుకొని భారత దేశంలో అశాంతి, అణిచ్చిత్తి చేసే కుట్రలు కుతంత్రాలు మానుకోవాలని, లేకుంటే భారత ప్రభుత్వం, సైన్యం పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదం పై కఠిన చర్యలు తీసుకుంటుందని హేచ్చరించారు. పాకిస్తాన్ భారత దేశం పై చేస్తున్న కుట్రలు, కుతంత్రాలను, దురగాతలను అంతం చేయడానికి భారత ప్రభుత్వం సైన్యం తీసుకునే చర్యలకు భారత పౌరుల మద్దతు ఉంటుందని అన్నారు.

# ఉపాధి హామీ చట్ట రక్షణ కోసం మే 20 న గ్రామీణ బంద్.

**30 న రాష్ట్ర వ్యపితంగా కలేక్టర్ ఆఫీస్ ల ముందు జరిగే మహా ధర్నాను జయప్రదం చేయండి.**

**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి అంజయ్య**





**యాచారం మే 8 న్యూస్ ఇండియా ప్రతినిధి :** ప్రభుత్వం ఉపాధి హామీ పథకం చట్టాన్ని పరిరక్షించాలని వ్యవసాయ కార్యకర్త సంఘం జిల్లా అధ్యక్షులు పి అంజయ్య డిమాండ్ చేశారు. గురువారం యాచారం మండల పరిధిలోని చౌదర్పల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీల సమస్యలు తెలుసుకొన్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ కేంద్ర ప్రభుత్వ ఉపాధి హామీ చట్టానికి 2 లక్షల 50 వేల కోట్ల నుండి 86 వేల కోట్లకు రూపాయల బడ్జెట్ తగ్గించింది . ఎర్రటి ఎండలో నేల గట్టిగ ఉన్నందున పామ్ పండు పనులు చెప్పడం చేసిన పనికి 14 వారల నుండి డబ్బులు రాకా పోవడం గతంలో లాగా ప్రతి వారం డబ్బులు ఇవ్వక పోవడం సమ్మర్ అలావెన్స్ లు రద్దు చేయటం పే స్లిప్పులు ఇవ్వడం లేదు.పని ప్రదేశలలో కనీస సౌకర్యాలు కల్పించడం లేదు నీళు ఇవ్వడం లేదు 2సార్లు ఫొటో తీసే విధానం లాంటివి ఉపాధి హామీలో అనేక మార్పులు చేర్పులు చేసి కూలీలను పొమ్మనలేక పొగ పెట్టె పద్ధతులో కేంద్ర ప్రభుత్వం బీజేపీ వ్యహరిస్తుంది పలితంగా గ్రామంలో 400మంది కూలీలు పని చేసే వారు బీజేపీ పుణ్యమా ఇప్పుడు కేవలం 70 మంది మాత్రమే పనిచేస్తున్నారు మిగతా వారు పనిలేక ఏమి పని చేయాల నో అర్థం కాని పరిస్థితులల్లో పని బాట లేక గోడలు గీకుతున్నారు.ఎలాంటి పనులు లేని సమయంలో దేశంలో కొట్లాది మంది కూలీల వలసలు నీవారించడం కోసం ఎర్రజండా పోరాట పలీతంగా వచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని న్ని బీజేపీ కేంద్ర ప్రభుత్వం కవాల్సుకొని నిర్వీర్యం చేస్తూ క్రమంగా ఉపాధి హామీ చట్టాన్ని తీసివే కుట్రలో భాగంగానే ఇవన్నీ మార్పులు చేసినారు . ఇప్పటి కైనా ఉపాధి హామీకి కావాల్సిన బడ్జెట్ కేటాయించాలి. ల్యాండ్ లెవెలింగ్ పనులు ప్రారంభించి కూలీలందరికి పనులు కల్పించాలి
కనీస వేతన చట్టాన్ని అమలు చేస్తూ రోజు కూలి 600 రూపాయలు ఇయ్యాలి సంవత్సరానికి 200రోజులు పని కల్పించాలి పే స్లిప్పులు ఇవ్వాలి పనిముట్లు ఇవ్వాలి పెండింగ్ బిల్లులు వెంటనే ఇవ్వాలి ఫీల్డ్ అసిస్టెంట్ల మరియూ 8 గ్రామాల సీనియర్ మేట్ల జీతాలు చెల్లించాలి సీనియర్ మేట్లను %ట్ఘు% లుగా తీసుకోవలని ఈ సందర్బంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తు. మే 20 న దేశ వ్యతంగా జరిగే గ్రామీణ బంద్. మే 30న రాష్ట్ర వ్యతంగా కలేక్టర్ ఆఫీస్ ల ముందు జరిగే ధర్నాలో వేలాది లాది మంది కూలీలు పాల్గొని బీజేపీ ప్రభుత్వం మెడలు వంచి ఉపాది హామీ చట్టాన్ని కపాడుకోవాలి నీ కోరుతూ ఈ 2 కార్యక్రమాలల్లో కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని జయ ప్రదం చేయాల్చిందిగా కోరుతున్నాము

# కుక్కునూరు మండల కేంద్రం లో ఎన్డీయే కూటమి నాయకులతో అలాగే ప్రజలతో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సమీక్ష సమావేశం.





**ఏలూరు జిల్లా కుక్కునూరు/బుట్టాయిగూడెం. సీకే న్యూస్** కుక్కునూరు మండలం లోని స్థానిక ఎమ్మార్వో కార్యాలయం లో ఏర్పాటు చేసిన సమావేశం లో అన్ని పంచాయతీల్లో ఉన్న సమస్యలపై ప్రజల నుండి ఎమ్మెల్యే చిర్రి బాలరాజు వినతి పత్రాలను స్వీకరించారు.గ్రామస్థాయిలో ఉన్న సమస్యలను ఆయనే స్వయంగా ప్రతి ఒక్కరిని అడిగి తెలుసుకొన్నారు గ్రామ స్థాయి నుండి మండల స్థాయి వరకు ఉన్న అధికారులు పని తీరు ఏ విధంగా ఉందో నిర్లక్ష్యం వహిస్తూ విధుల పట్ల అలసత్వం వహిస్తున్న వారి వివరాలు నేరుగా ఎమ్మెల్యే కి తెలియజేయాలని ఆయన ప్రజలను కోరారు.గత ప్రభుత్వం 5ఏళ్ల లో 50లక్షల రూపాయలతో నియోజకవర్గం అభివృద్ధి చేస్తే కూటమి ప్రభుత్వం వచ్చిన ఏడాది కాలం లోనే కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేస్తూ నియోజకవర్గం లో అభివృద్ధి ని ఉరకలు పెట్టిస్తోందన్నారు.ఎన్నికల్లో నిర్వాసితులకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నూరు శాతం అమలు చేసిందని నిర్వాసితులు ముఖాల్లో ఆనందాన్ని నింపిందని ఎమ్మెల్యే అన్నారు. నిర్వాసితులందరినీ సురక్షిత ప్రాంతాలకు తరలించాలంటే ముందుగా వారికి చెందాల్సిన ప్యాకేజీని అలాగే 18 సంవత్సరాలు నిండిన వారికి కూడా ప్యాకేజీ అందించే విధంగా ప్రభుత్వ పెద్దలతో మాట్లాడమని త్వరితగతన వారికి అందాల్సిన ప్యాకేజీ అందుతుందని, రాబోయే రోజుల్లో వరదలు వచ్చే నాటికి మీకు చెందాల్సిన ప్యాకేజీ అందించి తరలించే కార్యక్రమాన్ని చేపడతామని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. నిర్వాసితుల కుటుంబాలు సుమారు 2944 మందికి గాను 2785 మందికి నష్ట పరిహారం అందిందని మిగిలిన 158 కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాల్సి ఉందని వారికి కూడా త్వరలోనే ఆ నష్టపరిహారాన్ని అందించే విధంగా చర్యలు చేపడతామన్నారు. గత ప్రభుత్వంలో నిర్వాసితుల సమస్యలను గాలికి వదిలేసారని కూటమి ప్రభుత్వం వచ్చిన మూడు నెలల్లోనే నిర్వాసితుల సమస్యలను పరిష్కరించమన్నారు. ఇటీవలే కాలంలో మంత్రి నాదెండ్ల మనోహర్ తో కలిసి నిర్వాసిత కాలనీలో పర్యటించగా వారు నివసిస్తున్న గృహాలు కూడా నాణ్యత లేకపోవడం గుర్తించామన్నారు. మరల టెండర్లను పిలిచి నిర్వాసితులను పునర్నిర్మాణాలు చేపట్టి వర్షాకాలంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కోరామన్నారు. పోలవరం నిర్వాసితుల కుటుంబాలను ఎన్డీఏ ప్రభుత్వం ఎప్పుడూ కూడా గుండెల్లో పెట్టుకుని చూసుకుంటుందని ఎమ్మెల్యే అన్నారు.

అధికారులు స్థానికంగా నివసించాలి.

కుక్కునూరు మండల కేంద్రంలో జరిగిన ఎన్డీఏ కూటమి నాయకులు సమావేశంలో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా మండల కేంద్రంలో నివాసం ఉండాలని కోరారు. మండల పరిధిలో నివసించకపోవడం వలన ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని. పరిపాలనా సౌలభ్యానికి ఆటంకం కలుగుతోందని, పలువురు ప్రజలు ఆయన వద్దకు వచ్చి మండల లోని అధికారులపై ఫిర్యాదులు చేసినట్లు తెలిపారు. మండల కేంద్రంలో విధులు నిర్వహిస్తున్నటువంటి అధికారులందరూ ఆయా ప్రాంతాల్లోనే నివాసం ఉండేటట్లు చూసుకోవాలని కోరారు. అధికారులు అందుబాటులో, లేరని ప్రజల నుండి ఫిర్యాదులు వస్తే చర్యలు చేపట్టడానికి ఒక నిమిషం కూడా ఆలోచించనని ఎమ్మెల్యే అన్నారు. ప్రజాసేవలో ఆటంకాలు కలిగించకుండా ప్రజలకు అందాల్సిన సంక్షేమలు అందే విధంగా ప్రభుత్వ అధికారులు చూడాలని కోరారు.


ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు.

జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనుగు రవికుమార్, కుక్కునూరు జనసేన మండల పార్టీ ప్రెసిడెంట్ ములిసేట్టి యుగంధర్, వేలేరుపాడు మండల పార్టీ ప్రెసిడెంట్ గణేశుల ఆదినారాయణ. బిజెపి మండల పార్టీ ప్రెసిడెంట్ తూము వెంకన్న, టిడిపి మండల ఉపాధ్యక్షులు మధుర వెంకటరమణ, కూటమి నాయకులు మంత్రి గోపాలకృష్ణ, వెంకన్న బాబు, సాంద్ర రవి ప్రసాద్, చల్లా కోటి, గాడిద వెంకటేశ్వర్లు, మద్దుల రాఘవ, ఆవుల శ్రీనివాస్, అమరవరపు సాయి, పొదిళ్ల ధనస్వామి, పరిటాల గణేష్, కుంజ భద్రం, సత్యనారాయణ, నరేంద్ర రాజు, పిచ్చుక హరిబాబు, రామకృష్ణ, గంజి రాంబాబు తదితర కూటమి నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# నేహా శెట్టి.. ఇంతకంటే హీటెక్కించే లుక్కుంటుందా..



కృతి శెట్టి తన సమ్మర్ చిక్ లుక్‌లో మెరుస్తోంది



సౌత్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నేహా శెట్టి.. తాజాగా మరోసారి సోషల్ మీడియాలో సునామీ సృష్టిస్తోంది. 'డీజే టిల్లు' సినిమాలో తన అందం, అభినయం, గ్లామర్ మిక్స్ చేసిన స్టైల్‌తో నేహా ఒక్కసారిగా యువత మనసు దోచుకుంది. ఆ సినిమాతో వచ్చిన క్రేజ్ ఆమెకు ఎన్నో అవకాశాలను తెచ్చిపెట్టింది. అలాంటి నేహా తాజాగా మరోసారి తన స్టన్నింగ్ లుక్‌తో అందర్నీ ఆశ్చర్యపరిచింది. ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన తాజా ఫోటో షూట్ స్టిల్స్ ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. డార్క్ సీక్విన్ లెహంగాలో, స్టైలిష్ బ్లౌజ్‌తో కుర్రకారును మంత్రముగ్ధుల్ని చేస్తోంది నేహా. సూర్యకాంతి కాంతుల్లో ఆమె చర్మ సౌందర్యం మరింత గ్లో ఇచ్చేలా కనిపించగా, మేకప్, జ్యూవెలరీ, లైట్ షేడోలు అన్నీ కలసి మాజిక్‌ను చూపిస్తున్నాయి. ఈ ఫోటోలపై ఇప్పటికే సెలబ్రిటీలు, ఫ్యాన్స్ కామెంట్స్ వర్షం కురిపిస్తున్నారు. ఒకదానికొకటి మెరుగు అన్నట్లుగా నేహా పోస్ట్ చేసిన ప్రతి ఫోటోలో మునుపటి కంటే మరింత గ్రేస్, కాంతి కనిపిస్తోంది. ముఖ్యంగా హాఫ్ కవర్ చేసే ట్రాన్స్‌పరెంట్ దూపట్టాతో తీసిన షాట్ మాత్రం ఔరా అనిపించేలా ఉంది. ట్రెండీ లెహంగా మోడర్న్ డిజైన్‌తో, క్లాసిక్ టచ్‌తో మిక్స్ కావడం చూసి ఫ్యాషన్ లవర్స్ ఫిదా అవుతున్నారు. ఖప్రస్తుతం నేహా శెట్టి టాలీవుడ్‌లో బిజీగా మారింది. గ్యాప్ తర్వాత మంచి కథలతో, గ్లామర్‌కు స్కోప్ ఉన్న పాత్రలతో వెనక్కి తిరిగి చూడకూడదనుకుంటోంది. ఇప్పటికే ఆమె నటిస్తున్న కొన్ని సినిమాలు షూటింగ్ దశలో ఉన్నాయి. ఈసారి నటనతో పాటు సోషల్ మీడియాలో తన స్టైలింగ్, ఫోటో షూట్‌లతో కూడా పాపులారిటీ పెంచుకుంటోంది. సినిమాలతోనే కాదు తాజా ఫోటోలతో నేహా తనకున్న గ్రేస్ తో ముగ్ధుల్ని చేయగలదని నిరూపించుకుంది.

బ్లూ లెహంగాలో దివి యొక్క క్లాసీ లుక్ హృదయాలను గెలుచుకుంది



# ట్రెడిషనల్ టచ్ లో దిశా పటాని హై గ్లామర్ ట్రీట్



బాలీవుడ్ గ్లామర్ డాల్ దిశా పటానీ ఎంత స్టైలిష్‌గా ఉండాలో మరోసారి నిరూపించింది. తాజాగా ఆమె ఓ ఈవెంట్‌కు హాజరైన సమయంలో ధరించిన ఆరెంజ్ కలర్ ఔట్‌ఫిట్ ఇప్పుడు సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. అందమైన చీరకు మ్యాచింగ్ బ్లౌజ్, డీప్ నెక్ డిజైన్‌తో క్లాసీగా, మోడరన్‌గా కనిపించిన దిశా పటానీ లుక్కు నెటిజన్లను ముగ్ధులను చేస్తోంది. ఈ ఫొటోల్లో దిశా కవర్ చేసిన ఎక్స్‌ప్రెషన్స్, ఆమె హుందా చిరునవ్వు చూసిన వారెవ్వరైనా ఫిదా అవ్వాల్సిందే. అందంతో పాటు స్టైల్‌కు ప్రాధాన్యత ఇచ్చే దిశా.. ఈసారి తన గ్లామర్ టచ్తో ఆకట్టుకుంది. కేప్ షైను వర్క్ ఉన్న ఈ దుస్తులు ఆమెపై ఎంతో గ్రేస్‌ని చూపించాయి. జ్యూవెలరీ, వేవీ హేర్ స్టైల్‌తో ఆమె లుక్ మరింత మెరిసిపోయింది. దిశా పటానీ కెరీర్ విషయానికొస్తే.. మోడలింగ్‌తో తన ప్రయాణం మొదలుపెట్టి, 'లోఫర్' సినిమా ద్వారా తెలుగు ప్రేక్షకులను పలకరించింది. ఆ తర్వాత బాలీవుడ్‌కు వెళ్లిన దిశా, 'ఎమ్.ఎస్.ధోనీ: ది అన్‌టోల్డ్ స్టోరి', 'బాఘీ 2', 'మలంగ్', 'ఏక్ విలన్ రిటర్న్స్' వంటి సినిమాల్లో నటించి స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకుంది. ఆమె స్టంట్స్, డ్యాన్స్‌లు కూడా యువతలో మంచి ఫాలోయింగ్ తెచ్చాయి. ప్రస్తుతం దిశా పటానీ పాన్ ఇండియా ప్రాజెక్ట్స్ మీద దృష్టి పెట్టింది. ప్రభాస్‌తో 'కల్కి 2898 ఏ.డి.'లో కూడా ఆమె కీలక పాత్రలో కనిపించిన విషయం తెలిసిందే. ఆమె నటనతో పాటు గ్లామర్ అందాల గురించి కూడా సోషల్ మీడియాలో నిత్యం చర్చ జరుగుతూనే ఉంటుంది. ఇప్పుడు వచ్చిన ఈ ఫొటో షూట్ కూడా దిశా హాట్ ఇమేజ్‌ను మరింత పెంచేసింది. ఇక ఈ లుక్స్ చూసిన నెటిజన్లు "ఫైర్!", "అందానికి నిర్వచనం ఈమె", "ఎక్స్‌ప్రెషన్‌లో క్లాస్", అంటూ కామెంట్స్ పెట్టుతు న్నారు. నిజంగానే దిశా ఈ ఫొటో లుక్‌తో మరోసారి హాట్ టాపిక్ అయ్యింది. తెరపైనే కాకుండా సోషల్ మీడియా లెవెల్లోనూ ఆమె జోరు అదే స్థాయిలో నడుస్తోంది.